నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

రైతు సమస్యలు పరిష్కరించండి.

- తమ సమస్యలు పరిష్కరించాలి
- రెండు రోజులుగా తహసీల్దార్ కార్యాలయం ముందు నిరీక్షణ



నవతెలంగాణ-బాలానగర్

తమ భూ సమస్యలు పరిష్కరించాలని గత సంవత్సరము నుంచి తహసీల్దార్ కార్యాలయం జిల్లా ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి విసుకు చెందిన రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరీక్షణ నిర్వహించారు. బాలానగర్ మండల కేంద్రానికి చెందిన సర్వేనెంబర్ 139/1 . 139/2 సులోచన దేవి. నాగభూషణం నాలుగు ఎకరాల పొలం ఉండగా ఒక ఎకరా పొలం శివల్కే రోడ్డుకు వెళ్లిపోయిందని ఒక మరొక ఎకరా ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించారని మా సమస్యను పరిష్కరించాలని నిరీక్షణ చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులకు చీమకుట్టినట్లుగా లేదని జిల్లా రైతు సంఘం కార్యదర్శి అల్వాల్ రెడ్డి వారికి మద్దతు తెలిపారు. తమ సమస్య పరిష్కరించే అంతవరకు ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటి సమస్యలు పరిష్కరించేందుకు హైదరాబాదులో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

ఉమ్మడి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలి

- వికారాబాద్ జిల్లా సాధన సమితి సభ్యులు



నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలని వికారాబాద్ జిల్లా సాధన సమితి సభ్యులు మంగళవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్.టి.రామ్మోహన్ రెడ్డి వినతి పత్రం అందించారు.మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలుపుతామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం అసెంబ్లీ సాక్షిగా మాట్లాడారని నేటికీ సంవత్సరం పూర్తి అయిన కార్యరూపం దాల్చలేదని, మండల నిరుద్యోగ యువత ఇప్పటికి ఎంతగానో నష్టపోయామని, భవిష్యత్తులో విడుదల చేసే నోటిఫికేషన్లకైనా మండలాన్ని వికారాబాద్ లో కలిపితే నిరుద్యోగులకు ఎంతగానో మేలు కలుగుతుందని వికారాబాద్ సాధన సమితి అధ్యక్షులు డి శ్రీనివాస్ అన్నారు.ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఉమ్మడిమండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపేందుకు కృషి చేసా నని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా సాధన సమితి ఉపాధ్యక్షులు నరేందర్,ప్రధాన కార్యదర్శిలు అంజిలయ్య ఎం చెన్నకేశవులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,నిరుద్యోగ యువత,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు-2024 దేశంలోని కోట్లాదిమంది ముస్లిం మైనార్టీల హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు- 2024 పై పార్లమెంటులో చర్చ నేపథ్యంలో పలు అంశాలను లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వం మైనారిటీలపై కక్ష సాధింపు చర్యలో భాగంగా ఈ బిల్లును తెస్తున్నదని ఆరోపించారు.వక్ఫ్ అంటే దేవుని ఆస్తి అని దైవ దత్తమైన ఈ ఆస్తిని కుట్రతో కాజేసేందుకు కేంద్రంలోని ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని విమర్శించారు. ఇస్లామిక్ చట్టాల ప్రకారం దైవ సంబంధిత, మత సంబంధిత అంశాల నిర్వహణకు దాతల ద్వారా భూమి సమకూర్చబడిందని తెలిపారు.ఈ ఆస్తి పూర్తిగా ఇస్లాంలోని నిరుపేదల సంక్షేమానికి ఉపయోగించ బడుతున్నదని తెలిపారు. దేశవ్యాప్తంగా 9.4 లక్షల ఎకరాలు 8.7 లక్షల కోట్ల విలువగల ఆస్తులు వక్ఫ్ బోర్డుకు ఉన్నాయని తెలిపారు. వాస్తవంగా ఈ ఆస్తులని ముస్లిం మైనార్టీ సంస్థల చేత నిరుపేదల సంక్షేమం కొరకు ఉపయోగించబడుతున్నాయని తెలిపారు.తప్పుడు లెక్కలతో తప్పుడు సమాచారంతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ముస్లిం మైనార్టీ ఆస్తులను కాజేసేందుకు కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఆ కుట్రలో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని తెచ్చినదని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని హనీఫ్ అహ్మద్ కోరారు.

ప్రభుత్వాస్పత్రి కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐలు పెంపు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధిత ఏజెన్సీల కాంట్రాక్టర్లు పార దర్శకంగా జీతభత్యాలు చెల్లించకుండా పొట్టలు కొట్టాలని చూస్తే సహించేది లేదని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరి ంటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌ను హెచ్చరించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పారిశుద్ధ్య పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ విభాగాల కార్మికులకు అందించే వేతనాలు, పిఎఫ్,ఈఎస్ఐల చెల్లింపులు,అదనపు పనిభారం లాంటి తదితర దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలపై మంగళవారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్‌సింగ్ నేతృత్వంలో ఏజెన్సీ నిర్వాహకులు మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు,కార్మికులతో ప్రత్యేక జాయింట్ మీటింగును ఏర్పాటుచేసి చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యరంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం,వారి శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.సమావేశంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ సునీల్,సాయి ఏజెన్సీ నిర్వాహకులు శ్రీవాణి, రాఘవేందర్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఆస్పత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ యూని యన్ నాయకులు, కార్మికులు వై.రంగన్న,మొగులన్న పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

- గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద నాయక్



నవతెలంగాణ-మిడ్జిల్

రాజకీయాలకతీతంగా కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తుందని ప్రజలందరూ కూడా అభివృద్ధికి సహకరి ంచాలని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గోవిందు నాయక్ చెప్పారు. మండలంలోని వస్పుల గ్రామంలో బీజేపీ మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ప్రజలందరికీ తెలుసుకోవాలని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న తాండాలు గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, బీజేపీ మండల సీనియర్ నాయకులు ఆంజనేయులు, వాసుదేవ్, ఎస్సీ మోర్చా సురేందర్ నాయక్,అంజి, బరితే శేఖర్, పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్లాట్లు యజమానులు 31 లోపు క్రమబద్ధీకరణ చేసుకోండి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలోని ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు మార్చి 31 లోగా క్రమబద్ధీకరణ రుసుం చెల్లింపు చేస్తే ప్రభుత్వం 25 శాతం రాయితీ కల్పించినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు.ఎల్ఆర్ఎస్.కు సంబంధించి దరఖాస్తు దారులు, ప్లాటు యజమానులు ఏవైనా సందేహాలు లేదా వివరాల కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్: 08542-241165, మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ లో హెల్ప్ లైన్ నెంబర్: 7093911352 ను సంప్రదించ వచ్చని తెలిపారు.ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సమాచారం పొందవచ్చని ప్లాటు యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించు కొవా లన్నారు. ఎల్ఆర్ఎస్. దరఖాస్తు దారులు%https: //lrs.telangana. gov.in%వెబ్ సైట్ లాగిన్ ద్వారా కూడా ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఫీజు చెల్లింపు చేసి రాయితీ పొందాలని మున్సిపల్, పంచాయతీ అధికారుల ద్వారా వారికి సమాచారం అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వినియోగదారులకు అవగాహన కల్పించి,వారు క్రమబద్ధీకరణ కోసం చెల్లింపులు చేయడానికి ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.ఈనెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25శాతం రాయితీ పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయ మార్కెట్‌లో దళారుల పర్వం

ప్రేక్షక పాత్ర పోషిస్తున్న పాలకమండలి

- 20 రోజులకే ముగిసిన కొనుగోలు అమ్మకాలు
- తేమ పేరుతో రైతులను నిలువునా ముంచుతున్న దళారులు
- ఆందోళనలో రైతులు

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో 18 వ్యవసాయ మార్కెట్‌లున్నాయి. వీటికి పాలక మండళ్లు ఉన్నా.... పూర్తి స్థాయిలో కొనుగోలు దారులపై పట్టు సాధించడం లేదు. జాతీయ వ్యవసాయ మార్కెట్ మహబూబ్‌నగర్ ఎన్నో వింతలు చోటుచేసుకుంటున్నాయి. రెండు నెలలు నడిచే పల్లి సీజన్ 25 రోజులకే ఇలా పడిపోయింది. చెప్పుకుంటే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అతిపెద్దదైన మహబూబ్‌నగర్ మార్కెట్ రైతులు ఇక్కడికి సరుకు తేవాలంటనే భయపడుతున్నారు. పక్కనే ఉన్న బాదేపల్లి, నవాబ్‌పేట, దేవరకద్ర, మక్తల్ వ్యవసాయ మార్కెట్‌కు రైతులు వెళ్తు

చేతికి వచ్చిన దిగుబడిని బయట అమ్ముకుంటే దళారులు నిలువునా ముంచుతారని నమ్మి రైతులు వ్యవసాయ మార్కెట్‌కు పల్లి, వరి,మక్క వంటి సరుకును తీసుకొస్తుంటారు. ఇక్కడ మాత్రం రైతులను నిలువునా ముంచే దళారీ వ్యవస్థ ఉంది. దీన్ని కట్టడి చేయడంలో పాలకులు, పాలక మండలి పూర్తిగా విఫలమైయిందనే విమర్శలున్నాయి. ఉమ్మడి జిల్లాలో 18 వ్యవసాయ మార్కెట్లలో సుమారు 3 నెలల పాటు కొనుగోలు అమ్మకాలు జరగాలి. దళారీ దోపిడి వ్యవస్థ వల్ల వ్యవసాయ మార్కెట్ అంటేనే రైతులు బయపడిపోతున్నారు. అందుకే నష్టం వచ్చినా సరే అని బయటి మార్కెట్‌లో ప్రయివేటు వ్యాపారస్తులకు వచ్చినకాడికి అమ్ముకుంటున్నారు.ఇప్పటికైనా దళారీ వ్యవస్థను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



తున్నారు. ఎందుకంటే అక్కడ రేట్లు ఎక్కువ. దోచుకోవడం అనేది కనబడదు.అందుకే రైతులు వాళ్ల కష్టాన్ని దర్జాగా తీసుకువెళ్తున్నారు. ఇక్కడకు మన మార్కెటుకు ఎందుకు రైతులు పల్లీలు తేవడం లేదంటే ఈసారి పంటల దిగుబడి తక్కువ అని అధికారులు బుకాయిస్తున్నారు. రైతుని అడిగితే ఇక్కడ రేటు అనుకూలంగా లేదు. దోచుకా తింటున్నారు. అలాగే పేపరు మీద బిల్లులు వేయడం లేదు. వేసినా కొంతమంది 175 కమిషన్ తీసుకునేది పోయి మా కష్టాన్ని అంతా దోచుకు తింటున్నారని రైతులు తెలిపారు. ఛైర్మన్ ఒక సైడు వైస్ ఛైర్మన్ ఒక సైడు డైరెక్టర్లు ఒక సైడు అధికారులు ఒక సైడు ఎవరికి వారే యమునా తీరు దోచుకున్నోడికి దోచుకున్నంత అనేటట్లు మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ ఉంది ఏ ఒక్క రోజు రైతుల కష్టాన్ని తెలుసుకున్నది. రైతు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతు కష్టం ఎక్కడికి పోతుందో ఎవరు దోచుకుంటున్నారు అని అర్థం కాక సతమతమౌతున్నారు. ధర్నా చేస్తే 200 పెంచడానికి నూతన పాలకవర్గం తడబాటుకు గురైంది.ఇకముందు అయినా రైతులకు న్యాయం జరిగేటట్లు పాలకవర్గం అధికారులు జిల్లా కలెక్టర్ ఒక్కసారి దిగుమతి దారులని ఎగుమతిదారులని మిల్లర్లని పిలిచి మాట్లాడాలి. తెల్లకాగితం మీద బిల్లు రాసి కమిషన్ తక్కువ తీసుకొని ఇచ్చేటట్లు అధికారులు పాలకవర్గం చొరవ తీసుకోవాలి. కాంటా అయినా ఎంబడే రైతులకు బిల్లు ఇస్తుంటే పరిశీలన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.ఇక చెప్పుకుంటే చాలా ఉంది నూతన పాలకవర్గం ఏర్పడ్డాక ఏ ఒక్క రోజు కూడా రైస్ మిల్లులని చెక్ చేసిన పాపాన పోలేదని రైతులు అంటున్నారు.ఎందుకంటే మన ధాన్యాన్ని కర్ణాటకకు కర్ణాటక ధాన్యాన్ని మనకు తెచ్చుకొని విచ్చలవిడిగా కొనుక్కొని మార్కెట్‌కు ఆదాయాన్ని గండి కొడుతూ ఎంతో అంత లోపల ఇచ్చుకుంటూ పాలకవర్గాన్ని మభ్యపెడుతుంది. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమ కోరే పార్టీ అని రైతులు ఆనంద పడుతుంటే కొంతమంది దాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు.'ఎలకు సేవ చేసే భాగ్యం కలిగిందని మరికొందరు అంటున్నారు.

రైతులకు న్యాయం జరగాలని మేము కోరుతున్నాం.

నేను వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్‌గా ఉన్నాను. అనేక విషయాలలో నాకు తెలియకుండానే నిర్ణయాలు జరుగుతున్నాయి. అది సరికాదు. రైతులు, పాలక మండలి, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లనే వ్యవసాయ మార్కెట్‌లో అనేక సమస్యలు ఉన్నాయి.తక్ పట్టీలు ఇవ్వకుండా తెల్ల కాగితం మీద బిల్లులు రాసి ఇస్తున్నారు.ముఖ్యంగా మహబూబ్‌నరగ్ మార్కెట్‌లో యార్డులో అవినీతి అధికంగా జరుగుతుందని నాదృష్టికి వచ్చింది. ఇప్పటికైనా ఛైర్మెన్ కొనుగోలు, అమ్మకం దారులు కలిసి అవినీతిని నియంత్రణ చేసి రైతులకు న్యాయం జరగాలని కోరుతున్నాం.

పెద్ద విజయ్ ,
వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ ,మహబూబ్‌నగర్

నాలుగు యేండ్ల లో అందరికి ఇందిరమ్మ ఇండ్లు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రానున్న నాలుగు యేండ్ల లో అందరికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ధర్మాపూర్, జమిస్తాపూర్ ,కోడూర్ ,అప్పన్నపల్లి ,ఓబులాయపల్లి, కోటకద్ర, మాచన్పల్లి ,రామ చంద్రపురం, బొక్కలోనిపల్లి, చౌదర్పల్లి గ్రామాలల్లో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం కల్పించడమే కాకుండా, గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు, 297 రైతు కుటుంబాలకు 2 కోట్ల 47 లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. 75 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 218 మందికి కొత్తగా రేషన్ కార్డులు అంతే కాకుండా 229 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనవని ఆయన చెప్పారు. పది లక్షల రూపాయల తో జమిస్తాపూర్ గ్రామంలోని పాఠశాలను అభివృద్ధి చేశామని ఆయన గుర్తు చేశారు.సంక్షేమ పథకాలు ప్రతి గడపకు తప్పక అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, గోవింద్ యాదవ్,సుధాకర్ రెడ్డి, వెంకటేష్‌యాదవ్, సురేందర్, జన్ను రామచంద్రయ్య, బాలయ్య, సత్యనారాయణ, ధర్మపూర్ నర్సింహారెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి,అనుపటి ఆంజనేయులు ఎంపీడీఓ, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో జరిగిన ఆశావర్కర్ పై అత్యాచార నిందితులను శిక్షించాలి: సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



జగిత్యాల జిల్లాలో ఆశావర్కర్‌పై అత్యాచారం జరిపిన నిందితులను శిక్షించాలని మంగళవారం మహబూబ్‌నగర్ టౌన్ కేంద్రంలో న్యూ బస్టాండ్ చౌరస్తాలో ఆశా వర్కర్లు నిరసన చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన,సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు కిల్లె గోపాల్ మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకోవాలన్నారు. జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్ విధులు నిర్వహించుకొని ఇంటికి వస్తున్న సందర్భంలో దారిలో కాపుకాసి అత్యాచారం చేశారన్నారు.ఘటనపై ఇప్పటి వరకు పోలీసులు నింధితులను అదుపులోకి తీసుకోకపోవడం చాలా సిగ్గుచేటన్నారు.మళ్లీ ఇలాంటి పునరావృతం కాకుండా ఇప్పటికైనా పోలీసులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టులని ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు.బాధిత కుటుంబానికి ఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. ఆశావర్కర్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిందితులపై ఎస్సీ ,ఎస్టీ ,అట్రాసిటీ నమోదు చేయాలన్నారు.బాధిత కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మల్లో నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కన్వీనర్ జి.రాజ్ కుమార్, భాగ్య భువనేశ్వరి, మహాలక్ష్మి, నిర్మల, వెంకటేశ్వరమ్మ, ఖాజాబీ, విజయలక్ష్మి, వెంకటమ్మ, పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యార్థికి భవిష్యత్

నవతెలంగాణ- మిడ్జిల్



ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్య నేర్చుకుంటే భవిష్యత్తులో స్థిరపడతారని, ఉపాధ్యా యులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలని ప్రధానోపా ధ్యాయురాలు జానకమ్మ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 34 మంది విద్యార్థులు ఉపాధ్యా యులుగా విధులు నిర్వహిం చారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యా యులు సరస్వతి,పాఠశాల ఉపాధ్యాయులు, ప్రియాంక, ఉపాధ్యాయులు, సీఆర్పీలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ దే

- విద్యార్థుల రూపొందించిన రోబోలు అద్భుతం
- సబ్ ఇన్‌స్పెక్టర్ శివం అభిషేక్ రెడ్డి
- రెయిన్ బో ఉన్నత పాఠశాలలో రోబోల ప్రదర్శన

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మన సమాజంలో భవిష్యత్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఇదేనని సబ్‌ఇన్‌స్పెక్టర్ శివం అభిషేక్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో ఉన్నత పాఠశాలలో విద్యార్థులు " ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్" సాంకేతిక విద్య సహకారంతో రూపొందించిన రోబోల ప్రదర్శనను సబ్ ఇన్‌స్పెక్టర్ శివం అభిషేక్ రెడ్డి (నాగర్ కర్నూలు జిల్లా) ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల రోబోలను తిలకించి ఎలా రూపొందించారు. ఎలా పనిచేస్తాయి అనే విషయాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మొట్ట మొదటిసారిగా అత్యాధునిక టెక్నాలజీతో కూడిన " ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్" విద్యను గత సంవత్సరం ప్రారంభించి రోబోటిక్స్ ల్యాబ్‌ను కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచి విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసం పాఠశాల స్థాయి నుంచే సాంకేతిక పరిజ్ఞానం అందిస్తూ విజయం దిశగా అడుగులు వేస్తున్నందని తెలిపారు.వేస్తున్న రెయిన్బో పాఠశాల యాజమాన్యం యొక్క అకుంఠిత దీక్షను , ఉన్నత విద్యా విధానాన్ని గురించి కొని యాడారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాలలో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు అన్నీ కూడా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర బిందువుగా చేసుకొని కొనసాగుతాయన్నారు. మానవాళికి సాం కేతిక విద్య చాలా అవసరమని, ముందు తరాలకు బంగారు భవిష్యత్తును రూపొం దించే ఒక వినూత్న విద్య తమ పాఠశాలలో విజయ వంతంగా కొన సాగడం ఆనందంగా ఉందని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మమత, వైస్ ప్రిన్సిపల్ నరేష్,ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ ఉపా ధ్యాయిని హరిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని, స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు భరత్,ప్రశాంత్ అన్నారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలంటూ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ నాయ కులు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు భరత్,ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా 8,250 కోట్లు రూపాయలు స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలో ఉన్నా యన్నారు. చాలామంది విద్యార్థులు స్కాలర్షిప్ బేసిక్ మీద చదువు తున్నారని గుర్తుచేశారు.స్కాలర్షిప్ రాకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమైన పరిస్థితి రాష్ట్రంలో ఉంటుం దన్నారు.అసెంబ్లీలో మాట్లాడి విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించే విధంగా ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యేను వారు కోరారు.కార్యక్రమంలో ఎస్ఎస్ఐ నాయకులు నందు, బన్నీ, ఈశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్పాంజ్ ఐరన్ కంపెనీని మూయించండి

- బీజేపీ రాష్ట్ర నాయకులూ సభవత్ శ్రీనివాస్ నాయక్
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న కంపెనీని
- బంద్ చేసి స్థానిక ప్రజలకు నష్టపరిహారం ఇవ్వాలి.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్



ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న గుండ్ల పొట్లపల్లి స్పాంజ్ ఐరన్ కంపెనీని ముయించాలని బీజేపీ రాష్ట్ర నాయకులూ సభవత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం రెడ్డియా తండాకు వచ్చిన ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ గారికి కలసి రంగారెడ్డిగూడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను,ఆరోగ్య సమస్యలుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామంలో గల స్పంజ్ ఐరన్ కంపెనీ నుంచి విషపురితామైన కాలుష్యం విలువ డడంతో స్థానిక ప్రజలు చాలా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.ఈ కంపెనీని ఎలాగైనా మూపించాలని ఇప్పటికే చాల మంది అనారోగ్యంతో చనిపో యారన్నారు.ఇక్కడున్న ప్రభుత్వం ఇప్పటికి ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన పట్టించు కోవడంలేదని ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలం రెడ్డియా తండాకు వచ్చిన ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌కి కలసి గత 15 సంవత్సరాలుగా రంగారెడ్డిగూడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను,ఆరోగ్య సమస్యలుపై బీజేపీ రాజాపూర్ మండల అధక్షులు ఆనంద్ తో కలసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ కు ఫిర్యాదు చేశామన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ -హన్వాడ

మండల పరిదిలోని బుద్దారం శివారులో కారం తండా గ్రామానికి చెందిన గోన్యానాయక్ తన స్వంత ట్రాక్టర్ లో ఇసుక మంగళవారం తెల్లవారుజామున తరలిస్తుండగా హన్వాడ పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. కేసు నమోదు చేసి నట్లు ఎస్ ఐ వెంకటేష్ తెలిపారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ- వీపనగండ్ల

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధి పనులు పరిశీలించి కూలీల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధి పనిలో కూలీలకు రోజుకు రూ.100 నుంచి రూ. 150 కూలే వస్తుందన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు వసతులు కల్పించడం లేదన్నారు. రూ.500కూలితో 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది కాలువల్లో పూడికతీత పనులు నిలిపివేశారన్నారు. రైతుల పొలాలలో చదును చేసే పనులు మాత్రమే చేపట్టారన్నారు. ఉపాధి కూలీలకు అన్ని రకాల పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రమవుతున్న సందర్భంగా కూలీలకు టెంట్లు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్, రఘు, నరసింహ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలకు వికలాంగులను నామినేట్ చేయాలి



నవతెలంగాణ-మదనాపురం

స్థానిక సంస్థలలో వికలాంగులను నామినేట్ చేయాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర నాయకులు కోట కొండ చెన్నయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సూచన మేంకు మంగళవారం మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పీఆర్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చెన్నయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థలు గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లాపరిషత్‌లకు వికలాంగులను నామినేట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో మన్యం,వెంకటన్న, శాంతన్న, అంజి, వెంకటమ్మ, సుక్కమ్మ, కొండన్న, బాలు, మన్యం, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి పథకం ఆడబిడ్డలకు వరం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

నవతెలంగాణ- ఆత్మకూరు

కళ్యాణ లక్ష్మి పథకం ఆడబిడ్డలకు వరమనిమక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 55 మంది కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డబ్బులను వృధా చేయకుండా వాడుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గీతా సంఘం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల గొండ శ్రీనివాసులు, మొగిలి గంగాధర్‌గౌడ్, తులసి రాజు, వెంకట నరసిం హారావు, మనీ వర్ధన్ రెడ్డి, సాయి వెంకట రాఘవ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండల కేంద్రంలో మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే 23 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే.నాగరాజు గౌడ్, మండల నాయకులు మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, మండల, గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమికి పూజ

అమరచింత మండలం మస్తీపురం గ్రామంలో రూ. కోటి 30 లక్షల తో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే నాగరాజు గౌడ్, మండల నాయకులు మహేందర్ రెడ్డి ,అరుణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యన్న, కురుమన్న, మునెప్ప, తదితరులు పాల్గొన్నారు.

48 గంటల సమ్మెపై డీడబ్ల్యూఓ కు వినతి



డీడబ్ల్యూఓకు వినతి పత్రమిస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ నెల17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 48 గంటల సమ్మెలో భాగంగా వనపర్తిలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంగళవారం డిడబ్ల్యుఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ మాట్లాడుతూ ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని, పీఎంశ్రీ పథకాన్ని రద్దు చేయాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్స్కు హెల్పర్స్ కు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ ప్రకారం 18 వేలు వేతనం పెంచాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు, పెన్షన్ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోలు వెంటనే జారీ చేయాలన్నారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలల సమానంగా మే నెల అంతా అంగన్వాడీలకు సెలవులు ఇవ్వాలన్నారు. గతంలో చేసిన 24 రోజుల సమ్మె వేతనం వెంటనే చెల్లించాలన్నారు. డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న 48 గంటల సమ్మెను జయప్రదం చేయాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు జ్యోతి, నాగేంద్రమ్మ, రాజేశ్వరి, సంగీత, భారతి, రేణుక, శారద పాల్గొన్నారు.

లే అవుట్ లేని వెంచర్లలో రాళ్ల తొలగింపు



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని లేఅవుట్ లేని వెంచర్లలో ప్లాట్ రాళ్లను కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి తెలిపారు. లేఅవుట్ లేని ప్లాట్లను ప్రజలు కొనుగోలు చేయవద్దని కమిషనర్ సూచించారు.

వనపర్తి: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కచ్చా లేఅవుట్లలో ఉన్న సరిహద్దు , ప్లాట్ల రాళ్లను మున్సిపల్ అధికారులు మంగళవారం తొలగించారు.

గ్రామాలల్లోని సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -ఆత్మకూరు

గ్రామాలల్లోని సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి బి.వెంకటేష్ ఏఐఏడబ్ల్యు యు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.అజయ్ డిమాండ్ చేశారు. అమరచింత మండల ధర్మపురం గ్రామంలో సమస్యలను పరిష్కరించాలంటూ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు శంకర్ ,రాజు ,మోహన్, మన్యం, బాలు, రాములు, మాసన్న, చంద్రయుడు పాల్గొన్నారు.

పరమేశ్వర స్వామి ఉత్సవాలు విజయవంతం



నవతెలంగాణ-ఆత్మకూరు

చర్ల పరమేశ్వర స్వామి ఉత్సవాలు విజయవంత మయ్యాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. పట్టణంలోని రోడ్డు భవనాల అతిథి గృహం లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీహరి ఇచ్చిన ప్రోద్బలంతో ఎన్నడు లేని విధంగా ఉత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసిలు, కాంగ్రెస్ మండల మాజీ ప్రెసిడెంట్ రహమతుల్లా , ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకట నరసింహారావు , వైస్ చైర్మన్ యాదగిరి, కార్యదర్శిమణి వర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి వెంకట రాఘవ, ఆలయ కమిటీ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కచ్చా లే అవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు

- ఈనెల 31 నాటికి 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్‌కు అవకాశం
- ఎల్ఆర్ఎస్ చేసుకోలేని ప్లాట్లపై చర్యలు తీసుకోండి
- మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నవతెలంగాణ- వనపర్తి

కచ్చా లేఔట్లలోని ప్లాట్లు కొనుగోలు చేయొద్దని ఆదర్శ్ సురభి కొనుగలోలు దారులకు సూచించారు. ఎల్ఆర్ఎస్ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పై మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లు, లైసెన్స్ టౌన్ ప్లానర్ లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ 2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు. జిల్లాలో 29 వేల మంది ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారి నుండి డబ్బులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ఉత్తర్వులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల ద్వారా దాదాపు 25 వేల మందికి నోటీస్‌లు జారీ చేసినా ఆశించిన స్థాయిలో క్రమబద్ధీకరణ జరగటం లేదన్నారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారితో వార్డు ఆఫీసర్ల ద్వారా ఫోన్ చేయించి డబ్బులు కట్టించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ నెల 31 నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినా చివరి నిమిషంలో సర్వర్ పనిచేయకుంటే లబ్ధిదారులు నష్టపోతారని అందువల్ల వెంటనే డబ్బులు కట్టి క్రమబద్ధీకరించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ చేయించుకోని ప్లాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూపై ప్రోరేటా ఫీజుతో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని అదేవిధంగా లే అవుట్లు, ప్లాట్ల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ఆర్ఎస్‌కు డబ్బులు కట్టిన ప్లాటు యజమానులకు కలెక్టర్ క్రమబద్ధీకరణ ఉత్తర్వు కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లాలో ప్రభుత్వం ద్వారా జరుగుచున్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా పరిషత్, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన నిధులను ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేలోపల ఖర్చు చేయాలని సూచించారు. పనులు త్వరగా పూర్తి చేయడమే కాకుండా చేసిన పనులకు యం.బి.లు పూర్తి చేసి సమర్పించాలని ఆదేశించారు. అనంతరం పీఎంశ్రీ నిధులతో జిల్లాలోని కే.జి.బి.వి, సంక్షేమ పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతులు, మౌలిక సదుపాయాల పనులపై సమీక్ష నిర్వహించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు.

టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం



వనపర్తి: జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద నాట్కో ఫార్మా ట్రస్ట్ సహకారంతో టీబీ రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ రాజేశం, నాట్కో ఫార్మా ట్రస్ట్ సిఎస్ఆర్ హెడ్ మదన్, టీబీ కన్సల్టెంట్ గణ కలెక్టర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాను టీబీ రహిత జిల్లాగా మార్చేందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మొబైల్ ఎక్స్రే మిషన్ ద్వారా స్క్రీనింగ్ కార్యక్రమం కొనసాగుతోందని ఇందులో 721 మందికి టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించినట్లు చెప్పారు. టీబీ వ్యాధి గ్రస్తులు ఆందోళన పడవల్సిన పనిలేదని, ఆరు నెలలు క్రమం తప్పకుండా సరైన పోషకాహారం, వైద్యులు సూచించిన మందులు తీసుకున్నట్లయితే నయమవుతుందన్నారు. ఈ జబ్బు సోకినవారు జాగ్రత్తలు తీసుకోకుంటే ఇంట్లో వారికి కూడా సోకే ప్రమాదం ఉంటుందన్నారు. టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసేందుకు ముందుకొచ్చిన నాట్కో ట్రస్టు వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జేడీ రాజేశం మాట్లాడుతూ నాట్కో వారి సహకారంతో ప్రతి నెలా రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్నామ న్నారు. నాట్కో సిఎస్ఆర్ హెడ్ మదన్ మాట్లాడుతూ 6 నెలల పాటు వనపర్తి జిల్లాలో టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లు అందజేసి జిల్లాను టీబీ రహితంగా మార్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం రోగులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర వైద్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, ఆశా వర్కర్లు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ఎస్పీ రావుల గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మానవ హక్కుల పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తరలి ఫంక్షన్ హాల్ లో మానవ హక్కుల పరిరక్షణ మరియు బాధ్యతల గురించి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చసిన అవగాహన కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ అంటే ప్రజలకు రాజ్యాంగం చట్టం ద్వారా కల్పించిన హక్కులను కాపాడటం అని ఆయన అన్నారు హక్కులు అనేవి జాతి, లింగం, మతం, భాష, జాతీయత వంటి వాటితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్రమించే హక్కులుగా భావించాలన్నారు. పాఠ్యాంశాలతో పాటు సమాజ పరిణామాలను గ్రహించాలని దీంతో పాటు మానవ హక్కులను, బాధ్యతలను తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఇన్చార్జ్ కొమ్ము అగిరప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రావణ్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోచయ్య, రాష్ట్ర కార్యదర్శి జి టి శ్యామ్, జిల్లా అధ్యక్షుడు సి విశ్వం బాబు, ఉపాధ్యక్షులు జి ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్ల శైలం కుమార్, ప్రెస్ సెక్రటరీ జి శివకుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బాలు, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు, ఆర్డీఎస్ ఎన్జీవో నిర్వాహకులు చిన్నమ్మ తామస్, సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత, జిల్లా జెండర్ స్పెషలిస్టులు శ్రీవాణి, సలోమి, చిత్రకరుడు జి.టి. కృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి బడులతో విద్యార్థుల ఇక్కట్లు

- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ- పెబ్బేరు

ప్రభుత్వ హయంలో నిర్మించ తలపెట్టిన స్కూళ్ల భవన నిర్మాణాలు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయని, దీంతో ఒకే గదిలో అన్ని క్లాసుల విద్యార్థులకు బోధన చేయడంతో వారి చదువులకు ఆటం కాలు ఏర్పడుతున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి భవనాలు పూర్తి చేయించాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆయన మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని 5, 6 వార్డులలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ముందుగా కిష్టారెడ్డిపేట వేణుగోపాల స్వామి అలయం, చెలిమిల్లలోని ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం కిష్టారెడ్డిపేట స్కూలును పరిశీలించారు. ఒకే గదిలో 101 మందికి బోధిస్తుండటంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడును ఫోన్లో విచారించగా స్కూలు బిల్డింగ్ బిల్లులు రాక మధ్యలోనే ఆగడంతో తప్పని పరిస్థితుల్లో అందరినీ ఒకే దగ్గర కూర్చోబెట్టి బోధిస్తున్నామని చెప్పారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా చెల్లిమిల్ల ప్రైమరీ స్కూల్ ప్రేయర్ సమయంలో విజిట్ చేయగా అక్కడ ఇద్దరు టీచర్లు హాజరుకాకపోవడంపై ఆరా తీసి స్కూలు బిల్డింగ్‌ను పరిశీలించారు. అనంతరం 6 వ వార్డులోని గాంధీనగర్, వినాయకనగర్‌లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. చెలిమిల్ల గౌడ కులస్తులు రాచాలను కలిసి గ్రామంలో ఉన్న 6 గురు లైసెన్సుదారులు తమను కల్లు అమ్మనివ్వడంలేదని వివరించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని చెప్పారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నం. 455, 456 లలో కొందరు బీసీలు ప్లాట్లు కొని హద్దు రాళ్లు పాతుకుంటే పెబ్బేరు పట్టణానికి చెందిన ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు వాటిని పీకేసి ప్లాట్ల యజమానులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు వివరించారు. ఈ సందర్భంగా యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ప్రతి దాంట్లో కలుగజేసుకొని తప్పు చేసిన వారికి కొమ్ము కాస్తున్నారని ఆయన చర్యలపై రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకెళ్తానన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్, మాజీ సర్పం చ్ అక్కి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ రాచాలకు మద్దతు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల చెరువులో చేపలు మృత్యువాత



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణ పరిధిలోని నల్లచెరువులో సోమవారం రాత్రి నుంచి పెద్ద ఎత్తున చేపలు చనిపోతున్నాయని జిల్లా మచ్చకార సంఘం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం మత్స్యకార సహకార సంఘం నాయకులు చెరువును సందర్శించి పరిశీలించారు. నల్లచెరువు చెరువు విస్తీర్ణం 229 ఎకరాలు అందులో 100 ఎకరాలలో నీరు విస్తరించి ఉంది. వనపర్తి నియోజకవర్గం లోనే పెద్ద చెరువు ఈ నల్ల చెరువు అన్నారు. వనపర్తి పట్టణానికి చెందిన 450 మంది మత్స్యకార కుటుంబాలు ఈ చెరువుపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. గత వర్షాకాల సీజన్ లో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో లక్ష చేప పిల్లలను, ప్రభుత్వం తరఫున ఒక లక్ష చేప పిల్లలను వదిలినట్లు నాయకులు తెలిపారు. ఎండకాలంలో ఈ చేపలు మొత్తం ప్రతి సంవత్సరం అమ్ముతున్నట్లు తెలిపారు. ఆకస్మాత్తుగా చెరువులో నీళ్లు తగ్గి చేపలు అమ్ముదామనుకున్న సందర్భంలో ఈ విధంగా మత్స్య సంపద మొత్తం చనిపోవడం మత్స్యకార కుటుంబాలకు పెద్ద ఎత్తున ఆర్థికంగా నష్టం వాటిలిందన్నారు. చేపల మృత్యువాతతో దాదాపుగా రూ.15 లక్షల రూపాయల నుంచి 20 లక్షల రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోయినట్లు వారు వాపోయారు. ఈ విషయాన్ని వనపర్తి జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ మత్స్య అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లగా వారు వచ్చి పరిశీలించినట్లు తెలిపారు. ఎండాకాలం కావడంతో ఎండ వేడిమికి చెరువులో ఆక్సిజన్ శాతం తక్కువయి చెరువులో చేపలు చనిపోతున్నాయని వారు చెప్పారని తెలిపారు. చనిపోయిన చేప పిల్లలను గుర్తించి మత్స్యకారులకు ఆర్థిక సాయం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవిని, వనపర్తి శాసనసభ్యులు మెఘా రెడ్డిని, రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డిని మత్స్య సహకార సంఘం సభ్యుల కుటుంబాల తరపున కోరారు.

గ్రూప్ 2లో భరత్ కుమార్‌యాదవ్ ప్రతిభ



నవతెలంగాణ-వీపనగండ్ల

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో మండల పరిధి, లోని కల్వరాల గ్రామానికి చెందిన చటమోని శ్రీనివాసులు యాదవ్ కుమారుడు చటమోని భరత్ కుమార్ యాదవ్ రాష్ట్ర 75 వ ర్యాంకు సాధించాడు. భరత్ కుమార్ యాదవ్ గతంలో డిగ్రీ లెక్చరర్ గా ఉద్యోగం పొంది పట్టుదలతో చదివి గ్రూప్ 2లో 75 వ ర్యాంకు సాధించి తల్లిదండ్రులు, గ్రామానికి పేరు తెచ్చారని గ్రామస్తులు అభినందించారు.

సైబర్ నేరస్తుల ప్రలోభానికి గురి కావొద్దు

- సీనియర్ సివిల్ జడ్జి రజని



నవతెలంగాణ- వనపర్తి

అత్యాశకు వెళ్లి సైబర్ నేరస్తుల ప్రలోభానికి గురి కావద్దని , అపరిచిత వెబ్‌సైట్లో లాగిన్ అయ్యి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను పోగొట్టుకోవద్దని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. మంగళవారం వనపర్తి లోని ప్రధానమంత్రి కౌశల్ యోజన కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు, బాల్యవివాహాల చట్టం, పోక్సో యాక్ట్, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టాలపై అవగాహన కల్పించారు ఉచిత న్యాయ సలహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో కేంద్రం మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు

- ఎస్సై హరిప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు

పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవని పిఎంపి, ఆర్ఎంపి లకు పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పెబ్బేరు మండలంలోని రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్లు, ప్రైవేటుగా చికిత్స చేసే వైద్యులంతా చిన్నపిల్లలకు, గర్భిణులకు వైద్యం అందించడంతో పాటు, డెలివరీ సమయం అబార్షన్ చేస్తున్నారని అధికారుల దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఇటీవల సూగురు గ్రామానికి చెందిన బాలుడిని సవతి తల్లి చిత్రహింసలకు గురి చేస్తే తీవ్ర గాయాలు కాగా పెబ్బెర్ కి చెందిన ఓ ఆర్ఎంపి వైద్యం చేసినట్లు తెలిసిందన్నారు. ఆర్ఎంపీల వద్దకు మెడికో లీగల్ కేసులు వస్తే తప్పని సరిగా పోలీసులకు తెలపాలన్నారు.

సావిత్రిబాయి ఆశయాలు కొనసాగిద్దాం

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల



నవతెలంగాణ-మదనాపురం

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల అన్నారు. మదనపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో ఐద్వా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్ష ,కార్యదర్శులు స్వాతి,లక్ష్మితో పాటు తొమ్మిదిమందితో నూతన గ్రామ కమిటీ ఏర్పాటుతో పాటు సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా సాయిలీల మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలని,షీటీంలను బలోపేతం చేయాలన్నారు. మహిళలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు స్వాతి,లక్ష్మి గ్రామ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మిరేణుక, రమాదేవి, శిరీష, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ, వైకుంఠధామం పరిశీలన



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మేడపల్లి గ్రామంలోని వైకుంఠధామాలు, నర్సరీని, తడి చెత్త ,పొడి చెత్త ద్వారా కంపోస్టు ఎరువు తయారీని మంగళ వారం మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి ,గ్రామ కార్యదర్శి శిరీష పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో వేసవిలో చెట్లు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ రికార్డులను ఎంపీఓ పరిశీలించారు.

బాధితకుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో అగ్ని ప్రమాదంలో పూరి గుడిసె కాలి బూడిదై రోడ్డున పడ్డ కుటుంబాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ తరఫునుంచి సరుకులు, వంట సామాగ్రి, బట్టలు, దుప్పట్లు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్ఓ అహ్మద్, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ రాజ్ కుమార్ గ్రామస్తులు ఉన్నారు.

మాలలకు అన్యాయం జరిగితే తిరుగుబాటే

నవతెలంగాణ -వనపర్తి రూరల్

ఎస్సీ వర్గీకరణలో మాలలకు అన్యాయం జరిగితే తిరుగుబాటు చేస్తామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రూప్ వన్, గ్రూప్ 2, గ్రూప్ 3, పరీక్షలలో సుప్రీం కోర్టు తీర్పు రాకముందు జరిగిన పరీక్షలని అది గుర్తుపెట్టుకోవాలని, వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం పెట్టకముందు జరిగిన మని అది గుర్తుపెట్టుకోవాలని మందకృష్ణ మాదిగకు సూచించారు. ముఖ్యమంత్రి మాలలకు న్యాయం చేస్తున్నా మాల ఎమ్మెల్యేలు మాత్రం ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడం న్యాయం కాదని 2014 నుండి 2024 వరకు జనాభాను లెక్కించి జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్ణె త్యాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రవి, బూర్గుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | మార్చి 12, 2025 | www.navatelangana.com

పెండింగ్ బిల్లులు చెల్లించాలని పాడి రైతుల రాస్తారోకో



నవతెలంగాణ - కల్వకుర్తి టౌన్

పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ పాడి రైతులు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్, జిల్లా మాజీ అధ్యక్షులు బాల్‌రెడ్డి దితర ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాడి రైతులకు సకాలంలో పాల బిల్లులు అందడం లేదని వారు మండిపడ్డారు. ఆవు పాల ధరలను ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. పాడి రైతులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని విజయ డైరీకి పాలు పోస్తున్నారని వారికి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి



నవతెలంగాణ - చారకొండ

వేసవి కాలం ప్రారంభం కావడంతో మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలు పనులకు వెళ్ళడం ప్రారంభించారు. గ్రామీణ కూలీలు మాట్లాడుతూ పనులు దగ్గర కనీస వసతులు కల్పించటం లేదన్నారు. తాగునీరు,టెంట్లు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రోజు కూలీ 200 కూడా ఇవ్వడం లేదు అని తెలిపారు. పని చేసిన 15 రోజులలోపు కూలీ డబ్బులు చెల్లించాలని. పనులు నిమిత్తం లేకుండా రోజు కూలీ రూ .600 లు చెల్లిస్తూ, ఉపాధి పని దినాలను 200 ల రోజులకు పెంచాలని ప్రభుత్వాన్ని ఉపాధి కార్మికులు డిమాండ్ చేశారు.

హెడ్ కానిస్టేబుల్ పదవి విరమణ

నవతెలంగాణ - చారకొండ

చారకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న పోలీస్ అధికారి శ్రీనివాస్. పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి పూలమాల, శాలువాతో సత్కరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు శ్రీనివాస్ క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందరాన్నారు ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది అనివార్యమని,ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందుతారని,వారి భావి జీవితం సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. తోటి పోలీస్ అధికారులు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రామస్వామి,జంగయ్య నాయకులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ - తెలకపల్లి



మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థి ఉపాధ్యాయులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే చక్కటి వేషాధారణతో ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు బోధనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ మాట్లాడుతూ విద్యార్థి ఉపాధ్యాయులు ఒక్కరోజు పాఠశాల పరిపాలన, పాఠ్యాంశాల బోధన చాలా చక్కగా చేశారని అన్నారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. విద్యార్థి జిల్లా డీఈవోగా మహేందర్, ఎంఈఓగా విజయ్ కుమార్ , ప్రధానోపాధ్యాయులుగా శివ మరియు విద్యార్థి ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 18న మెగా హెల్త్ క్యాంప్..

నవ తెలంగాణ - వెల్దండ

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఈనెల 18న వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మారెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో షుగర్ పరీక్షలు, కంటి వైద్య పరీక్షలు,హృద్రోగ సంబంధ పరీక్షలు మరియు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని పోతేపల్లి , గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు.

నేడు గుండాల హుండీ లెక్కింపు..

నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం హుండీ లెక్కించనున్నట్లు ఆలయ ఈవో ప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ అరుణ్ నాయక్ లు మంగళవారం తెలిపారు. ఉదయం 11:30 గంటల సమయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు ప్రారంభమవుతుందని వారు తెలిపారు. నిర్ణీత సమయానికి ఆలయానికి చేరుకొని ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు అందరూ పాల్గొని హుండీ లెక్కింపు విజయవంతం చేయాలని కోరారు. బ్రహ్మోత్సవాలను భాగంగా బుధవారం సైతం గుండాల ఆలయానికి భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాందేవ్ రెడ్డికి మాజీమంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

తల్లిని కోల్పోయిన పీఏసీఎస్ ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి కుటుంబ సభ్యులను మాజీమంత్రి లక్ష్మారెడ్డి మంగళవారం ఆయనను కలిసి పరామర్శించారు. రాందేవ్ రెడ్డి తల్లి సరోజమ్మ గతవారం వారం రోజుల క్రితం మృతి చెందగా మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో దశదిన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరై నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారివెంట బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్ గౌడ్ మురళీధర్ రెడ్డి కోడుగల్ యాదయ్య వున్నారు.

ఇసుక రీచులో కూలీలకు ఉపాధి కల్పించాలి.

నవతెలంగాణ-ఉప్పునుంతల

అభివృద్ధి పనుల పేరుతో ఆఫ్లైన్ ద్వారా రెవెన్యూ పర్మిషన్లతో తరలిస్తున్న దుందుభినది ఇసుక బాగోతంలో అక్రమ తరలింపుతో పాటు ఎలాంటి పర్మిషన్ లేకుండా యంత్రాలను (హిటాచి,జెసిబి) యంత్రాలను ఉపయోగించడం వల్ల పెద్దాపూర్,మొలగర,జప్తి సదగోడు గ్రామాలకు చెందిన కూలీలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కూలీలకు వెంటనే ఉపాధి కలిగేలా ఆకాశం కల్పించాలని భారతీయ జనతా పార్టీ ఉప్పునుంతల మండల అధ్యక్షుడు తోక్ల మహేష్ యాదవ్,యూత్ సభ్యులు స్థానిక తహసిల్దార్ ప్రమీలకు వినతి పత్రాన్ని అందజేశారు.అయితే కమర్షియల్ ట్రాక్టర్లకు తప్ప జెసిబి లతో అగ్రికల్చర్ ట్రాక్టర్లకు ఎలాంటి పర్మిషన్లు జారీ చేయలేదని ఆమె తెలిపినట్లు వారు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాజు, పాతుకుల శేఖర్, మధునాగుల శివశంకర్,శ్రీకాంత్, సైదులు ఉన్నారు.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

- టాస్క్ సి ఓ సుంకరెడ్డి రాఘువేందర్ రెడ్డి

నవతెలంగాణ - కల్వకుర్తి



నియోజకవర్గం లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనునట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 25న మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో 50 కంపెనీలు పాల్గొంటాయన్నారు. 5వేల మంది వరకు నిరుద్యోగులు ఉద్యోగాలు పొందవచ్చని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు జాబ్ మేళాను వినియోగించుకోవచ్చని సూచించారు.వారి చదువును బట్టి వివిధ రంగాలలో ఉద్యోగం పొందవచ్చునని, చదువుకున్నవారు చదువురాని వారు కూడా వారి వారి అర్హతను బట్టి ఉద్యోగం పొందవచ్చునని అన్నారు.నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జాబ్ మేళా పోస్టర్ ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మా కాలనీకి రండి.. మా కష్టాలు చూడండి

- 17 వార్డు బీసీ కాలనీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో
- రెండవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు
- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్

నవ తెలంగాణ - మమహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో ఏండ్లుగా పరిష్కారం గాని సమస్యలను తీర్చాలని కాలనీవాసులందరూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్ దీక్షలను ప్రారంభిస్తూ మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 సంవత్సరంలో ఏర్పడిన బీసీ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయి. పరిష్కారం కోసం గత పాలకులు ప్రస్తుత పాలకులు పట్టించుకోవడం లేదు. కాలనీకి రావలసిన దారికి అడ్డంగా ప్రైవేటు వ్యక్తులు గోడలు కట్టిన పట్టించుకునే వారు లేరు. దారి లేక ఇబ్బందులు పడుతున్నాము అదేవిధంగా ఇప్పటివరకు ఇల్లు కట్టుకొని జీవిస్తున్న వారికి ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదు అధికారులను అడుగుతే ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు. సొంత ఇల్లు ఉండి నెంబర్ లేక అడ్రస్సు లేకుండా ఉన్నాం కాబట్టి వెంటనే ఇంటి నెంబర్లు ఇవ్వాలని కోరుతున్నాం. అదేవిధంగా కాలనీలో సిసి రోడ్లు లేవు చిన్నపాటి వర్షం పడిన బురదమయం అవుతుంది నడవడానికి కూడా రావడం లేదు కాలనీలో అనేకమంది కిందపడి ప్రమాదాలకు గురవుతున్న పట్టించుకోవడం లేదు కాబట్టి కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్ల నాలుగు సంవత్సరాలుగా కనెక్షన్ ఇచ్చారు కానీ నీటిని ఇవ్వడం లేదు కాబట్టి నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు సగం చేసి వదిలేసారు కాబట్టి వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాం. అదేవిధంగా కాలనీలో అంగన్వాడీ కేంద్రం లేదు హెల్త్ సెంటర్ లేదు చెత్త బండి రాదు మురికి కాలువలు తీసిన నెలలు తరబడి వాటిని తియ్యరు నిత్యం రోగాలకు నిలియంగా మారిన కాలనీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం ఎమ్మెల్యే తక్షణమే కాలనీ సంప్రదించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం. కార్యక్రమంలో కాలనీ పరిరక్షణ కమిటీ నాయకులు రమేష్ అంబేద్కర్ బాలు గోపాల్ వెంకటయ్య రవి నిరంజన్ తిరుపతయ్య హేమలత అమృత రాజేశ్వరి రాములమ్మ రేణుక పర్వీన్ బేగం జ్యోతి ఈశ్వరమ్మ ఈ దీక్షలకు మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ జిల్లా నాయకులు పోదిలి రామయ్య ,అశోక్ ,శివ వర్మ ,తార సింగ్ ,మధు ,మల్లికార్జున్ పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి!

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు

నవతెలంగాణ - కల్వకుర్తి

మండలంలో అర్హత కలిగిన నిరుపేదల అదరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండలంలోని గుండూరు గ్రామంలో మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. పార్టీ నాయకులు గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలపై అనేక విషయాలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు మాట్లా డుతూ ఉపాధి హామీ పథకానికి కేంద్రంలో ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ రావడం వల్ల ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కావడంలేదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పిందని చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని వెంటనే రైతుల రుణమాఫీ కోసం రానున్న బడ్జెట్లో బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రైతు భరోసా డబ్బులు (పంట సాగు సహాయం కోసం ఇచ్చే డబ్బులు) చాలా ఈడికగా కొనసాగుతున్నదని ఇంకా మూడు ఎకరాల వారికి కూడా పడలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవటానికి సిద్ధపడే అర్హులైన వారందరికీ కేటాయించాలని కంటి తుడుపు చర్యగా ఉండకూడదని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ల పేరుతో గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలో కూడా కట్టలేదని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రస్తుతం ఇచ్చే ఐదు లక్షలు గతంలో ఇచ్చిన లక్ష రూపాయల కంటే ఎక్కువ ఏమీ కాదని అందుకని గ్రామంలో ఇండ్లు లేని వారిని గుర్తించి న్యాయబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి గ్రామ శాఖ కార్యదర్శి జి.కృష్ణారెడ్డి, నాయకులు తుమ్మల జంగయ్య కృష్ణయ్య, సాయిలు, నిరంజన్,బాలస్వామి,సుధాకర్,జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది..

- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ - కల్వకుర్తి



ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీ పథకాన్ని అమలు చేస్తుందని ఈ ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ఐసిడిఎస్, సిడిపిఓ కు మంగళవారం వినతి పత్రం ఉదయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తు పీఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్స్ ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినిటీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వీటి కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన కేటాయింపులు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాటాల సందర్భంగా ఇచ్చిన హామీలను అంగన్వాడీలకు సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పులను వెంటనే అమలు చేయాలని వీటి పరిష్కారం కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కేటాయింపులు పెంచాలని కోరుతూ కల్వకుర్తి ఐసిడిఎస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అదేవిధంగా అంగన్వాడి ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల రాష్ట్ర వ్యాప్తంగా 17, 18 తేదీలలో కలెక్టర్ కార్యాలయాల ముందు 48 గంటల దీక్షలను కొనసాగిస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అంగన్వాడీ యూనియన్ కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి ఉపాధ్యక్షురాలు అలివేల తెలిపారు.

రైతుల ఒప్పుకోనిదే రిజర్వాయర్ నిర్మిస్తారా..?

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్



నవతెలంగాణ - బల్మూరు

రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు ఒప్పుకోనిదే రిజర్వాయర్ నిర్మిస్తారా..? రిజర్వాయర్ నిర్మాణం పనులు వెంటనే నిలిపివేయాలంటూ మంగళవారం రైతులు తహసిల్దార్ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు. సిపిఐఎం పార్టీగా తమ మద్దతు రైతులకు ఉంటుందని రైతులు ఒప్పుకోనిదే రిజర్వాయర్ నిర్మిస్తారా అంటూ ఆ పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్ రైతుల ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బల్మూరు ఫిఫ్త్ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాలలో గ్రామసభ తీర్మానం లేకుండా రైతుల అనుమతి లేకుండా రిజర్వాయర్ నిర్మాణం చేయడం చట్టవిరుద్ధమని అన్నారు. రైతులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు మా మద్దతు ఉంటుందని తెలిపారు. రైతుల పక్షాన పోరాట వేదిక నాయకులు సీతరాంరెడ్డి మాట్లాడుతూ.. ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతాల్లో రైతుల అనుమతి లేకుండా రిజర్వాయర్ శంకుస్థాపన ఎట్లా చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వము ఎలాంటి సర్వేలు గానీ తవ్వకాలుగాని చేపట్టొద్దని, హైకోర్టులో కేసు వేశామని వాటి కాపీని తహసిల్దార్ కు అందజేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వాలు పర్యావరణాన్ని కాపాడాలని, ఒక ఎకరం రెండు ఎకరాల భూమి ఉన్న పేదోడి భూమిని లాక్కొని భారీ ప్రాజెక్టులు నిర్మాణం చేయడం అవసరమా అని ప్రశ్నించారు. ఒకవేళ ఈ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మాణం చేయాలంటే రసూల్ చెరువును రిజర్వాయర్ గా మార్చాలని, అలా చేసినట్లయితే రైతులు భూ నిర్వాసితులు కారని అన్నారు. రసూల్ చెరువులో రిజర్వాయర్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వడం కుదరదని.. పాలకులు చెబుతున్న మాట ఎంతవరకు నిజమని ప్రశ్నించారు. అటవీ ప్రాంతంలో ఖనిజ నిక్షేపాలు యురేనియం లాంటి తవ్వకాలను చేపట్టినప్పుడు పర్యావరణం దెబ్బతినదా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ఇప్పటికైనా మరోసారి ఆలోచన చేసి ఈ ప్రాంత రైతులు నష్టపోకుండా రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేందుకు రసూల్ చెరువును రిజర్వాయర్ చేయాలని వారు అన్నారు. రైతుల అనుమతి లేకుండా శంకుస్థాపనలు చేసి భయభ్రాంతులకు గురిచేయడం, పోలీసు బలగాలతో ప్రాజెక్టు నిర్మాణం చేయడం సరైనది కాదని.. చేస్తున్న సర్వేలను వెంటనే ఆపాలని లేనిచో రాబోయే కాలంలో రిజర్వాయర్ కు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. బల్మూరు స్థానిక ఎస్సైకి వినతి పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో రైతులు రుగుమారెడ్డి,వెంకట్ స్వామి, ఇంద్రసేనారెడ్డి, శివశంకర్, నాగయ్య, మధు, శంకర్, శ్రీను, తిరుపతయ్య ,బాలయ్య, వెంకటయ్య, బాలస్వామి, పాల్గొన్నారు.

పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్షలు జరుపుకుందాం

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

కొల్లాపూర్ మండలం కేంద్రంలో ఆర్డీవో ఆఫీస్ లో ఆర్డిఓ బన్సీలాల్ గారితో కలిసి స్వేరోస్ నాయకులు పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్షల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బన్సిలాల్ మరియు స్వేరోస్ నాయకులు కట్టా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ..ఈనెల మార్చ్ 15 నుంచి ఏప్రిల్ 14 వరకు మహనీయుల సాధించిన విజయాల స్ఫూర్తితో భీమ్ దీక్ష పవిత్ర మాసాన్ని చేపట్టనున్నట్టు తెలియజేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా నెలకొండపల్లిలో భీమ్ దీక్ష ప్రారంభ సభ నెలరోజులు అనంతరం ముగింపు సభ రంగారెడ్డి జిల్లాలో ఉందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మోహన్ కుమార్, శేఖర్, చింటూ, విష్ణు, శేఖర్, మధు, కురుమయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆపద్బాంధవులు అనిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటున్న పేద ప్రజల ఆపద్బాంధవులు, జననేత, జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఊర్కొండ మండలం ముచర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నీరటి చెన్నయ్య(50) అకస్మాత్తుగామృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జననేత జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం కింద 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ వంగ సంతోష్ రెడ్డి 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ముచ్చర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటి ఆంజనేయులు, వెంకటయ్య, బాల్ జంగయ్య, శివరాములు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి : వ్యకాస



నవతెలంగాణ - తెలకపల్లి

పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామంలోఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న పని ప్రదేశానికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి ఉపాధి కూలీల డబ్బులు చెల్లించకుండా ఉంటే వారి కుటుంబం పోషణ ఎలా గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రభుత్వం కూలీలకు పని ప్రదేశంలో కనీస అవసరాలైనా మంచినీరు టెంటు వసతులు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు తీస్తుందని విమర్శించారు.అనంతరం 10 మంది తో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎలీషా ,ఉపాధ్యక్షులుగా గంగారాం ,చంద్రకళ, కార్యదర్శిగా గోపాల వెంకటేష్, సభ్యులు సుధాకర్ ,బంగారమ్మ, మిద్దె రాముడు, వెంకటమ్మ,ఉషమ్మ, జంగాచారి, లక్ష్మీ దేవమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది.

- కేవీపీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు

నవతెలంగాణ - వంగూరు



2018 సంవత్సరంలో కోటి రూపాయలు సుపారి ఇచ్చి మారుతీ రావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ని హత్య గావించాడు పెరుమాండ్ల ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరు గిరికి జీవిత ఖైదు విధిస్తూ ఇచ్చినతీర్పును కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతిస్తుంది అని నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి పరశురాములు అన్నారు. ఈ తీర్పు తో కుల దురంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ భావిస్తుంది 2018లో వైశ్య కులానికి చెందిన అమృతను కులాంతర వివాహము చేసుకున్నాడని దళిత యువకుడు సుపారిచ్చి అత్యంత కిరాతకంగా ప్రణయ్ ని హత్య చేయించారు. 2020లో మారుతీరావు ఆత్మహత్య చేసుకున్న గా మిగిలిన ఏడుగురి లో ఏ 2 మరణశిక్ష మిగతా వారికి జీవిత ఖైదు విధించడం కెవిపిఎస్ సంపూర్ణంగా స్వాగతిస్తుంది. ఈ తీర్పులు లో కీలకంగా వ్యవహరించిన అప్పటి జిల్లా ఎస్పీ రంగనాథం డి.ఎస్.పి శ్రీనివాసులుని జిల్లా కోర్టు పి పి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ తీర్పు నేపథ్యంలో ప్రణయ్ కుటుంబ సభ్యులకు తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ మరొకసారి తీర్పులు స్వాగతిస్తున్నాం. వంగూరు మండల కేంద్రంలో కె వి పి ఎస్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు నాయకులు శ్రీకాంత్ మురళి నాగయ్య సురేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్..

నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల కేంద్రానికి చెందిన జంగిలి ఈదమయ్య, బీటీ ఎల్లయ్య కుటుంబాలను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల గుండెపోటుతో ఈదమయ్యా మృతి చెందగా , అనారోగ్యంతో ఎల్లయ్య మృతి చెందారు. మృతుల కుటుంబాలను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుల కుటుంబాలకు రూ. 5 వే చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ పరంగా మృతుల కుటుంబాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ ఎంపీటీసీ చలిచీమల జ్యోతి నిరంజన్ ,మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్ , కుడుముల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి ప్రసాద్ , వెల్దండ మండల బిఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు జంగిలి ఆనంద్, సతీష్ , గణేష్, జంగిలి ప్రవీణ్, సుమన్, కె వెంకటయ్య ,రవికుమార్ , మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ముకురాల గ్రామంలో విషాదఛాయలు..!

- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య..!
- ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణమని భావిస్తున్న కుటుంబ సభ్యులు

నవతెలంగాణ - కల్వకుర్తి

మండలంలోని ముకురాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు హైదరాబాదులో ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా విలపిస్తున్నారు. వివరాల్లోకి వెళిత గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి, కవిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు కూతురు శ్రీతారెడ్డి తొమ్మిదవ తరగతి, కుమారుడు విశ్వం రెడ్డి ఐదవ తరగతి చదువుతున్నాడు ఆర్థిక ఇబ్బందులతో ఇద్దరు పిల్లలను చంపి. దంపతులు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన హైదరాబాద్ తో పాటు కల్వకుర్తి ప్రాంతంలో సంచలనం రేపింది. గ్రామంలో ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ ఆయన ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం ఏంటని పలువురు అభిప్రాయపడ్డారు. గతంలో నారాయణ కాలేజీలో లెక్చరర్ గా పని చేసిన మృతుడు చంద్రశేఖర్ రెడ్డి గత ఆరు నెలలుగా ఉద్యోగం లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమైనట్లు సమాచారం. ఆర్థిక ఇబ్బందులు తట్టు కోలేక గత నెల 21న ఆత్మహత్య చేసుకోవాలని భావించినప్పటికీ ఆత్మహత్య ప్రయత్నాన్ని వాయిదా వేసినట్లు పోలీసులు తెలిపారు. చివరకు సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో ఇద్దరు పిల్లలను చంపి వారు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

డీసీఎం బోల్తా .. తప్పిన ప్రమాదం

నవతెలంగాణ - తాడూర్

ప్రమాదవశాత్తు డీసీఎం బోల్తా స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం తాడూర్ మండలం పరిధిలోని మల్కాపూర్ స్టేజ్ దగ్గర మల్కాపూర్ నుండి నాగర్‌ర్నూల్ కు వస్తున్న డీసీఎం బోల్తా పడింది. అందులో ఉన్న వాటికీ ఎంలాటి ప్రమాదం జరుగలేదు.



పత్రిక పకటన

IN THE COURT OF THE 2ND ADDL. JUNIOR CIVIL JUDGE AT: NAGARKURNOOL O.S 461 of 2021

Between:-
M.Purender Reddy ....Plaintif
AND
A. Nagarju .... Defendent

To
A. Nagaraju S/o Kashanna Age: 50 years Occ: R.T.C Driver R/o Monthati, Nagarkurnool (M), Nagarkurnool.

ఇందుమూలముగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది. ఏమనగా నా యొక్క కక్షిదారుడగు యం.పురేంధర్ రెడ్డి 2nd Addl. Junior Civil Judge Nagarkurnool కోర్టులో Suit for Recovery of Money కొరకు సివిల్ దావా వేసినారు. ఇట్టి కేసులో ప్రతివాది అగు నీ హాజరు నిమిత్తము తేది:13-03-2025 రోజున కోర్టు వాయిదా వేసినారు. ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది. ఏమనగా తేది:13-03-2025 మీ యొక్క హాజరు నిమిత్తము వాయిదా ఉన్నది. అట్టి తేది నాడు ఏమైన అభ్యంతరములు ఉన్నచో తేది:13-03-2025 ఉ॥ 10:30 గం॥ లకు మీరు స్వయంగా లేదా వకీలు ద్వారా పై న్యాయస్థానము నందు హాజరు కాగలరు. లేని యెడల లభ్యంగా ఉన్న డాక్యుమెంట్స్ ఆధారంగా మీ పరోక్షములో కేసు తీర్మానించబడును.

"కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"
P. DAMODER REDDY
Advocate
Nagarkurnool Dist
Cell: 9492501279

వ్యవసాయ రంగానికి..

రుణాలు మంజూరు చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రాధాన్యత రంగాలైన అగ్రికల్చర్, ఎంఎస్ ఎంఈ లకు త్వరితగతిన అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి నారాయణపేట జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన డీసీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. సమా వేశంలో కన్వీనర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వార్షిక ప్రణాళిక 2024 -25 డిసెంబర్ తో ముగిసిన త్రైమాసానికి 1984.54 కోట్ల తో త్రైమాసిక వృద్ధి అని, వార్షిక ప్రణాళికలో 60.62 శాతం అలాగే ఎస్ఎంఈ సెగ్మెంట్ కు సంబంధించి 123.06 కోట్లతో 48.80 శాతం ప్రగతని తెలిపారు. ప్రాధాన్యత రంగానికి 1678.14 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని వివరిం చారు. ఈ సమావేశంలో ఎస్ఎల్బిసి ఏజీఎం శ్రీహరి, ప్రకాష్, ఆర్బిఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, ఎస్బిఐ ఏజీఎం అనిల్ కుమార్ తో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పలు సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం నాబార్డు వారిచే పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ 2025 -26 గాను 3,833.47 కోట్ల రుణ లక్ష్యంతో రూపొం దించిన పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరింప జేశారు. ఈ మొత్తం 2024 -25 సంవత్సరం కంటే 25.23 శాతం అధికం కాగా, వ్యవ సాయ రంగానికి 3470.93 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.310.30 కోట్ల లక్ష్యాన్ని నిర్ధారించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యంగ్వార్, ట్రైని కలెక్టర్ గరిమా నరుల పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా జడ్జి అబ్దుల్ రఫీ వైఖరిని నిరసిస్తూ మంగళవారం బార్ అసోసియేషన్ అధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. జిల్లా జడ్జి రఫీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని క్రమశిక్షణ రహితంగా క్లైంట్‌లను, న్యాయవాదులను కించపరుస్తూన్నారని అందుకు నిరసనగా విధులు బహిష్కరించాలని విధుల బహిష్కరణ బార్ అసోసియేషన్ అధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌గౌడ్, అసోసియేషన్ సభ్యులు తెలిపారు. జిల్లా జడ్జి వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని జిల్లా పోర్టు పోలియో జడ్జి మధుసూదన్ కు, రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, కార్యదర్శి భీంరెడ్డి, న్యాయవాదులు రఘువీర్, సీతారామారావు, సలీం, అమిరొద్దిన్,మల్లికార్జున్, సతీష్, మదన్, కూర్మన్న గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

దైనందిన జీవితంలో..

ధ్యానం, యోగ భాగం చేసుకోవాలి

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ గద్దె ఆంజనేయులు



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ మైదానంలో ఆర్మడ్ రిజర్వ్ పోలీసులకు ప్రత్యేకంగా రెండు రోజులుగా ధ్యానం యోగా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ గద్దె ఆంజనేయులు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీగా ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధనతో తమ ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చునని అన్నారు. ధ్యానం చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ప్రశాంత లభిస్తుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వర్తించగలమని తెలిపారు. ధ్యానాన్ని, యోగాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. మన మందరం కలిసికట్టుగా జీవితాలను మార్చుదాం అని ప్రతి ఒక్కరూ ప్రతి రోజు 1 గంట ధ్యానం, యోగ చేయాలని ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, ధ్యానం ఏ విధంగా చేయాలి, ఎప్పుడు చేయాలి, నియ నిబంధనలు తదితర అంశాలపై పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐలురాజు,నరసింహ. జిల్లాఆర్మ్డ్ రిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

శాశ్వత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం

నవతెలంగాణ - మక్తల్



మక్తల్ నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థుల కోసం మక్తల్ ప్రాంతంలో ప్రభుత్వం తరపున నూతనంగా వివిధ కాంపిటీషన్ ఎగ్జామ్‌లకు ఒక నూతన కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం డిమాండ్ చేశారు. శాసన సభ్యులు శ్రీ.వాకిటి శ్రీహరి , నారాయణ పేట శాసన సభ్యులు చిట్టెం పర్ణికరెడ్డి ఈ విషయం పై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. మన జిల్లా విద్యారంగంలో వెనకబడినదని నిరుపేద విద్యార్థులు లక్షల్లో ఫీజులు పెట్టి చదువులను చదవ లేరని, ఈ ప్రాంతంపైనా విద్యాపరంగా ముఖ్యమంత్రి అధిక నిధులు కేటా యించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాలో మూడు నియోజ కవర్గలు అన్నిరంగాల్లో ముందుండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే మూడు కోచింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు మేలు చేయాలని అన్నారు. కోచింగ్ సెంటర్లు డబ్బులు పెట్టి చదువుకునే స్థాయిలో లేరని, తక్షణమే కలెక్టర్ తో మాట్లాడి ఏర్పాటు చేయాలని అన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్స వంను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యా ర్థులు జిల్లా ఉన్నతా ధికా రులు, ఉపాధ్యాయుల వేషాధారణ ఆకట్టుకుంది. కలెక్టర్‌గా హర్ష, అడిషనల్ కలెక్టర్‌గా ఎస్. వాస వి, డీఈవోగా మల్లి కార్జున్, ఎంఈఓగా శ్రీకాంత్ శైక్షానిక్ ప్రముఖ్ ఓం కార్, ప్రధానో పాధ్యా యులుగా అక్షిత పాల్గొని ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కగా పాఠాలు చెప్పారని పాఠశాల ప్రధానాచార్యులు రోషణప్ప , ఆచార్య బృందం తెలిపారు.

ఆపార్ నమోదులో.. తప్పని తిప్పలు..!

- తప్పుల కారణంగా ముందుకు సాగని ఆపార్ నమోదు
- ఇబ్బందుల్లో ఉపాధ్యాయులు

నవ తెలంగాణ - ఊట్కూర్

నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రతి విద్యార్థికి అపార్ ఆటోమేటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రేట్ సంఖ్యను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నమోదు ఆధార్ కార్డులో వివరాలు ఆటంకంగా మారుతున్నాయని తెలుస్తోంది. దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. మరోపక్క ఉపాధ్యాయులకు అపార్ నమోదు చేయ టంలో అటంకంగా మారడంతో ఇబ్బందులు తప్పడం లేదని నమోదు ప్రక్రియ ముందుకుసాగడం లేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఆధార్‌లో ఉన్న సంవత్సరం మేరకే ఆపార్ కార్డులు జారీ అవుతాయని తెలుస్తోంది. ఆధార్‌లో పాఠశాలలో విద్యార్థులకు పేర్లు నమోదు చేయించేటప్పుడు విద్యార్థుల వివరాలు తప్పుల తడకగా ఉండడంతో జనన ధ్రువీకరణ పత్రాలు సరిగ్గా లేకపోవడంతో ఆన్‌లైన్‌లో పొందపరచడానికి సమస్యలు ఎదురవుతున్నట్లు తెలుస్తుంది మరో పక్క ఆధార్ ను సరి చేసేందుకు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పనులన్నీ మానుకొని మీసేవ ఆధార్ కేంద్రాలను పరుగులు పెడుతున్నారు మరోవైపు అపార్ ఐడీలను నమోదు చేయడంలో ప్రైవేట్ పాఠశాల యజమానులు నిర్లక్ష్యం చేస్తున్నారని మరో పక్క ప్రభుత్వ పాఠశాలలు కళాశాల ఆపార్ నమోదు చేయడంలో వెనుక పడిపోయాయని ఆరోపణాలు వస్తున్నాయి. దీంతో ఆపార్ నమోదు ఆశించిన స్థాయిలో లేదని విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వ కళాశాల పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు దాదాపు 54 ఉన్నాయి. మండలంలో దాదాపు 54 ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయి. వీటిలో జూనియర్ కళాశాల కేజీబీవీ ప్రవేట్ పాఠశాలలు మదర్సలు ఉన్నాయి. వీటిలో దాదాపు 7 వేలకు పైగా విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నట్లు సమాచారం . దాదాపు 550 పైగా శాతం కూడా ఆపార్ ఐడీలు నమోదు కాలేదని విశ్వాస నీయ సమాచారం. మండల వ్యాప్తంగా దాదాపు 47.8 అపార్ ఐడీ నమోదు అయినట్లు సమాచారం. ఒకపక్క ఆధార్‌లో ఇబ్బందులు మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణంగా మండల విద్యాశాఖ అధికారులు పేర్కొంటు న్నారు. మరో పక్క ప్రభుత్వ పాఠశాలలో ఆపార్ ఐడీ నమోదు చేయడంలో వెనుకబడిపోయారని మండల ప్రజలంటున్నారు.

ఇబ్బందులు..

విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులకు అవగాహన లోపం వివిధ కరణలతో వారి పిల్లల జనన ధృవీకరణలో ఒక పేరు పాఠశాల అడ్మిషన్ తీసుకునే సమయంలో మరో పేరు నమోదు చేసిన వారు అనేకమంది ఉంటారని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బృందం పేర్కొంటున్నారు. అలాంటి ఆపార్ నమోదు సందర్భంగా ఇబ్బందులు పడుతున్నారని తెలు స్తోంది . విద్యార్థి పేరులో అక్షరం తప్పున్న విద్యార్థి తండ్రి పేరు ఇతర



వివరాలు తప్పులున్న ఆపార్‌లో విద్యార్థి వివరాలు నమోదు కావడం లేదని, దీంతో పాఠశాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో ఇవ్వడం వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని చిన్నపొర్ల గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యా యుడు ఆనంద్ పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపటం లో లోపం ఉండడంతో విద్యార్థులకు కావలసిన అపా ర్ కార్డు నమోదు కొంత వరకు జాప్యం అవుతున్నట్టు తెలుస్తోంది . మండల విద్యాశాఖ అధికారులు మాత్రం ఎప్పటికప్పుడు పాఠశాలల ఉపా ధ్యాయులకు అపార్ పై అవగాహన కల్పించడం జరుగుతుందని దీంతో కొంతవరకు పనులు ముందుకు సాగుతున్నట్లు పేర్కొంటున్నారు.

ఆల్ ఇన్ వన్ భద్రపరచుకోవచ్చు..

ఆపార్‌లోని డీజీ లాకర్ లో విద్యార్థుల సర్టిఫికెట్లను భద్రపరచుకునే వెసు లుబాటు ఉంటుంది. మెమోలు సర్టిఫికెట్లు తదితర విద్యార్థుల విద్యార్హత పత్రా లని ఒకే చోట భద్రపరచుకునే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. గతంలో కాగిత రూపంలో జారీ చేస్తున్న సర్టిఫికెట్లు పాడైన పోగొట్టుకుపోయిన డూప్లికేట్ తీసుకోవాల్సి ఉండేది అపార్ డీజే లాకర్లు సర్టిఫికెట్లనే భద్రపరచుకోవటం వల్ల ఉద్యోగుల సందర్భంగా సులభంగా వేరివికేషన్ చేసే వెసులుబాటు ఉంటుందని తెలుస్తుంది ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగకరంగా ఉంటుంది. సర్టిఫికెట్లు పోయినప్పటికీ ఈ డిజి లాకర్ ద్వారా సర్టిఫికెట్లను పొందే వెసులుబాటు ఉంటుందని తెలుస్తోంది. అంతేకాకుండా ప్రతి సంవత్సరం విద్యార్థుల వివరాలను నమోదు చేయటం వల్ల విద్యార్హతలు సర్టిఫికెట్లు విరాళాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కూడా ఉంటుంది.

ఆపార్ ఐడీ నమోదును వేగవంతం చేయాలి..



ఆపార్ ఐడీ నమోదు ప్రక్రియ పై పాఠశాలల ఉపాధ్యా యుల బృందంతో అడిగి తెలుసుకుపోవడం జరుగుతుంది. ఆపార్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఉపాధ్యాయులను సూచించడం జరిగింది. అలాగే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాలల యజమానులు ఆపార్ నమోదు ప్రక్రియ ను వేగవంతం చేయాలని ఎప్పటికప్పుడు సూచించడం జరిగింది.

- రామచంద్ర చారి,ఎంఈఓ.

ఆపార్ చేయడంలో ఇబ్బందులు..



విద్యార్థుల వివరాలు ఆధార్ కార్డులు వేరే ఉన్నాయి. పాఠశాల రిజిస్టర్లు వేరే ఉండడంతో ఆపార్‌లో నమోదు చేయడంలో టాలీ కావటం లేదు. దీంతో ఆపార్ నమోదు చేయడంలో ఇబ్బందికరంగా మారింది. ఆపార్ జనరేట్ చేయటంలో కొన్ని సమస్యలు క్షేత్రస్థాయిలో వస్తున్న వాటిని అధిగమించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుంది.

- ఆనంద్, ఉపాధ్యాయుడు, జెడ్పీహెచ్ఎస్, చిన్నపొర్ల.

మహిళలపై దాడులను నియంత్రించడంలో..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత

నవ తెలంగాణ - నారాయణపేట



మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంది కొండ గీత విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాలులో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె ముఖ్య వక్తంగా హాజరై ప్రసంగించారు. మహిళలపై హింస, దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగి పోతున్నాయని నేరస్తులకు కఠిన శిక్షలు వేయడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో సహకరించడం లేదని విమర్శించారు.మణిపూర్ లో మహిళను వివస్త్రాలను చేసి రోడ్డుపై ఊరేగించారని, సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత జరిగిన మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పందించడం లేదని విమర్శించారు. బాలికలకు ఉచిత విద్యా ఉచిత, ఉచిత వైద్యం అందించ నున్న ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.అంగన్వాడీ, ఆశా, ఉపాధి కూలీ తదితర శ్రామిక మహిళలకు శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని విమర్శించారు. మహిళా సాధికారత సమానత్వం అందించాలని డిమాండ్ చేశారు. పురుషులతో సమానంగా మహిళలు ఎదిగేందుకు ఈ సమాజం ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. మహిళను తక్కువ చేసి చూసే వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. మహిళ ఒంటరిగా తన పని తాను చేసు కుని క్షేమంగా తిరిగి ఇంటికి చేరుకోని పరిస్థితులు ఇంకా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు మహిళా సంఘం జిల్లా నాయకురాలు సమీన అధ్యక్షత వహించగా మహిళా సంఘం నేతలు గుండె గారి రాజేశ్వరి, బాల మణి, అమృతమ్మ, ప్రజా సంఘాల నాయకులు జీ. వెంకట్రామరెడ్డి, గోపాల్, బాల్‌రాం, అంజిలయ్య గౌడ్, చంద్ర శేఖర్, కాశప్ప, నరహరి పవన్‌లు ప్రసం గించారు. ఈ సదస్సులో మహిళా సం ఘం నాయకులు దానమ్మ, లలితమ్మ కృష్ణవేణి ,కవిత , ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు . సదస్సు తర్వాత ఎస్ఆర్ గార్డెన్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా పాత బస్టాండ్ కూడలిలో నిరసన వ్యక్తం చేశారు.



కంటి వైద్య శిబిరం విజయవంతం




నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని గడ్డంపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మంగళవారం ప్రారంభించారు. మక్తల్ నియోజకవర్గం విద్య, వైద్యంలో వెనుకబడిన ప్రాంతం అని, ఇక్కడి ప్రజలు చాలా పేదలని, నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు నిరంతరం శ్రమిస్తూ ఎమ్మెల్యే సహకారంతో రాంరెడ్డి లయన్స్ ఆస్పత్రి వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో మక్తల్ మండలం గడ్డంపల్లి, అనుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. శాసనసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో మక్తల్ మండలంలోని పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దాదాపు 135మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 75 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ ఆస్పత్రికి ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడంలో తన వంతుగా సహకారాన్ని అందిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య క్యాంప్‌లను సద్వినియోగం పరుచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే మాటతో కంటి చూపు లోపం ఉన్నవారికి వయోవృద్ధులైనటువంటి వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ కంటి ఆపరేషన్‌తో పాటు ఉచితంగా మందులు, అద్దాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపును ఏర్పాటు చేసి విజయవంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి సేవా సమితి బృందాన్ని అభినందించారు. అదేవిధంగా క్యాంప్‌కు సహకరించిన రాంరెడ్డి లయన్స్ వైద్య నిపుణులు శ్రీనివాస్ రెడ్డి, పద్మ , సత్యంగౌడ్, విజయ్ , పోలీస్ శాఖ , లింగప్ప పంచాయతీ సెక్రెటరీ , పంచాయతీ వర్కర్స్ గడ్డంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించారు. ఈ శిబిరంలో నాయకులు గడ్డంపల్లి హనుమంతు, లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, గణేష్ కుమార్, రమేష్ , రామాంజనేయులు, కురుమారెడ్డి, శివారెడ్డి, నాగరాజు నరేందర్ ,పరుశురాం, కొండప్ప, రాము , శ్రీహరి సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

' నాణ్యమైన భోజనం అందించాలి'

నవ తెలంగాణ - ఊట్కూర్



పాఠశాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఎంపీ ఓ లక్ష్మీ నరసింహ రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొల్లూర్ గ్రామ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా వంట గదిలో నిల్వ ఉంచిన మధ్యాహ్నం భోజనం కోసం ఉపయో గిస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అందించడంలో ఇబ్బం దులు ఉంటే పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని అధికారుల దృష్టికి తీసుకుని రావాలని, వంట నిర్వాహకులకు సూచించారు. వంట నిర్వాహకులతో ఆయ న మాట్లాడుతూ పిల్లలకు ఇబ్బందులు కలగకుండా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారుజ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం తదితరులు

భూములు కోల్పోతున్న రైతుల పక్షాన ఉంటా

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - ఊట్కూర్

భూములు కోల్పోతున్న రైతుల పక్షాన నిలబడి రైతన్నలకు నష్టపరిహారం ఇప్పిస్తానని రైతులకు న్యాయం చేస్తానని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసర్వే లో భాగంగామండల పరిధిలోని బాపూర్, దంతన్ పల్లి గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతుల దగ్గర మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని రైతు వేదిక లో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని ,అలాగే భూములు కోల్పోయిన రైతులకు నష్టరిహారం ఒకేసారి అందేలా కృషి చేస్తానన్నారు రైతులు ఎలాంటి అపోహలకు గురికాకూడదని సూచించారు, రైతులు సర్వేకు సహకరించాలని కోరారు తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి , తహసీల్దార్ చింతారవి , స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ, శివరామరాజు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యగ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసర్వే లో భాగంగా మక్తల్ నియోజకవర్గం కర్రెవ్ పల్లి గ్రామంలో మంగళవారం భూములు కోల్పోతున్న రైతుల దగ్గర మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం నుంచి ఇప్పిస్తామని అన్నారు. రైతులు సర్వేకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి..

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ , జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో పథకంలో భాగంగా బాలికా సాధికారతకు మక్తల్ కేంద్రంలో మంగళవారం ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో పథకం ప్రాధాన్యతను వివరిస్తూ, నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య ప్రాధాన్యత వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో మంచి స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సింహులు , జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ , శిక్షణ కేంద్రం నిర్వాహకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీ తలకు గాయం

- ప్రథమ చికిత్స చేసిన సీనియర్ మేట్

నవ తెలంగాణ - ఊట్కూర్



జాతీయ గ్రామీణ ఉపాధిమీ పథకంలో భాగంగా మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ఉపాధి పనులలో ఫారంఫండ్ పనులు కూలీలు చేస్తుండగా మన్ను పెద్ద కొండమ్మ తలకు తగిలి కొంత రక్తం వచ్చింది. దీంతో పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు గాయ లైనప్పుడు ప్రథమ చికిత్స కోసం సీనియర్ మేట్ నరసింహ తీసుకువచ్చిన మెడికల్ కిట్టు ద్వారా కొండమ్మ కు ప్రతిమ చికిత్స సీనియర్ మేట్ నరసింహ చేశారు. మెడికల్ కిట్ ఉండడంతో ఎంతో ఉపయోగకరంగా వచ్చిందని సొంత డబ్బులకు మెడికల్ కిట్ ఏర్పాటు చేయడం పట్ల కూలీలు హర్ష వ్యక్తం చేశారు.

ప్రభుత్వం మెడికల్ కిట్ సరఫరా చేయాలి..

జాతీయ గ్రామీణ ఉపాధి మీ పథకంలో భాగంగా పని ప్రదేశంలో కూలీలు చిన్నపాటి గాయలకు గురైతే ప్రథమ చికిత్స చేయడానికి మెడికల్ కిట్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఉపాధి కూలీలు కోరుతున్నారు. కొత్తపల్లి గ్రామంలో పని ప్రదేశంలో మహిళా కూలీకి తలకు కొద్దిపాటి గాయమైతే సీనియర్ మీట్ సొంత డబ్బుతో తీసుకొచ్చిన మెడికల్ కిట్ ద్వారా ప్రథమ చికిత్స చేయటంతో చాలా ఉపయోగకరంగా వచ్చిన విషయాన్ని కూలీలు గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి కూలీలకు అవసరాల నిమిత్తం మెడికల్ కిట్‌ను సరఫరా చేయాలని మండలంలోని ఉపాధి కూలీలు ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

లే అవుట్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ నిబంధనల మేరకు లే అవుట్ల అభివృద్ధి జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గద్వాల్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్లు 898, 900,93 ప్రాంతాల్లో లే అవుట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ల్యాండ్ డెవల ప్మెంట్ ప్రణాళికకు అనుగుణంగా మౌలిక వసతులు సమకూర్చాలని సూచించారు. సర్వే నంబర్ 898లో లే అవుట్ తనిఖీ సందర్భంగా అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు, మ్యాన్‌హోల్స్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. లే అవుట్‌లో అంతర్గత రహదారులు, ప్రతి ఇంటికి నీటి కనెక్షన్,సేవరేజీ లైన్,స్ట్రామ్ వాటర్ డ్రెయినేజ్, సెప్టిక్ ట్యాంక్ లేదా ఎస్టీపీ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఓపెన్ స్పేస్‌లను పచ్చదనంతో అభివృద్ధి చేసి, ప్రహరీ నిర్మించాలని సూచించారు. అనంతరం సర్వే నంబర్లు 900,93 ప్రాంతాల్లో లే అవుట్‌ను పరిశీలించిన కలెక్టర్, నీటి వనరులు, అప్రోచ్ రోడ్డు, విద్యుత్, డ్రైనేజ్ కనెక్షన్లు సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లే అవుట్‌కు సంబంధించిన భూమిని అధికారికంగా పరిశీలించి, మంజూరు ప్రణాళిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, తహసీల్దార్ మల్లికార్జున్, ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ..



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా మహిళా, శిశు, దివ్యంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, సమాజంలో మహిళల సాధికారత కోసం ప్రతి ఒక్కరూ తోడ్పడాలని కోరారు. బైక్ ర్యాలీని కలెక్టర్ కార్యాలయం నుంచి స్థానిక కృష్ణవేణి చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన అనంతరం మహిళలకు వివిధ రకాల పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద, డీసీపీఓ నర్సింహులు, వివిధ శాఖల మహిళ ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యం.. రవిగౌడ్



నవతెలంగాణ - గట్టు

మంగళవారం వెలువడిన గ్రూప్ -1 ఫలితాలలో గట్టు మండలం గొర్లఖాన్దొడ్డి గ్రామానికి చెందిన ఈడిగ మునిస్వామిగౌడ్ కుమారుడు రవిగౌడ్ గ్రూప్ - 1 ఐఏఎస్ లో మొదటి ర్యాంకులో నిలిచాడు. రవి గౌడ్ గ్రూప్ -1 ఫలితాలలో విజయం సాధించడం పట్ల గౌడ కులస్తుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్ 1 ఫలితాలలో ఉత్తీర్ణత సాధించినందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మండల ప్రజలు ఆయన్ని అభినందించారు.

అదుపుతప్పీ బొలెరో వాహనం బోల్తా ..

- ఎనిమిది మంది మహిళా కూలీలకు గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ మండలం కిష్టాపురం గ్రామం దగ్గర 40 మంది కూలీలతో వెళ్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఎనిమిది మంది మహిళా కూలీలకు గాయాలు కాగా ఇద్దరు మహిళల పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను 108లో గద్వాల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాజోలి మండలం చిన్నదాన్వాడ గ్రామానికి చెందిన కూలీలు ఇటిక్యాల మండ లం సాతర్ల గ్రామానికి కూలి పని నిమిత్తం వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లాలో తరచూ కూలీలతో వెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురై ఎంతోమంది మృతి చెందడం తీవ్ర గాయాలతో అనాథలై బయటపడటం జరుగుతుంది. అధికార యంత్రాంగం ఈ వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం పలుమార్లు గ్రామాలలో మీటింగ్ లు ఏర్పాటు చేసి తగు సూచనలు సూచిస్తున్న డ్రైవర్ల తీరులో మార్పు లేదని పలువురు ప్రయాణికులు ,స్థానికులు పేర్కొంటున్నారు.

అనునిత్యం ఏదో ఓ చోట ప్రమాదాలు

- నిన్న జమ్మిచేడు... నేడు కిష్టాపురం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అనునిత్యం ఏదో ఒక చోట బొలేరోలు, ఆటోలకు ఏదో ఒక ప్రమాదం చోటుచేసుకుంటుంది.ప్రమాదాలు జరుగుతున్న విషయం పోలీస్ అధి కారు లకు తెలిసిన చూచిచూడనట్లు వ్యవహ రిస్తున్నారని నడిగడ్డలు ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సామర్థ్యానికి మించి కూలీలను తరలిస్తున్న వాహనదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అయిజ మండలం కిష్టాపురం గ్రామం సమీపంలో కూలీల ఆటో బోల్తాపడి కూలీలకు గాయాలు. ముగ్గురికి తీవ్రగాయాలు, 8 మందికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. సోమవారం జమ్మిచేడులో ఆటో బోల్తా పడిన ఘటనలో 5 మందికి తీవ్రగాయాలు, 10మందికి స్వల్పగాయాలయ్యాయి. జమ్మిచేడు ఘటన మరువకముందే మంగళవారం కిష్టాపురంలో మరో బొలేరో బోల్తా పడింది. నిత్యం పదుల సంఖ్యలో కూలీలను బొలేరో, ఆటోలలో తరలిస్తున్నారు. అధికా రులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి ప్రమాదాల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

అదుపుతప్పి ముందున్న కారును ఢీకొట్టిన కారు..



ఇటిక్యాల : జాతీయ రహదారి 44 పై ఎర్రవల్లి నుంచి కర్నూలు రోడ్డులో ఓవర్ స్పీడ్ కారణంగా ఒక కారు అదుపుతప్పి ముందున్న మరో కారును ఢీకొట్టిన ఘటన పుటన్‌దొడ్డి శివారులో మంగళవారం చోటుచేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం పుటన్‌దొడ్డి శివారులో కారు ఓవర్ స్పీడ్‌తో మరో కారును ఢీకొట్టింది. వేగంగా ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోయి, ముందుకువెళ్తున్న వాహనాన్ని ఢీకొట్టడంతో రెండు కార్లు దెబ్బతి న్నాయి. అదృష్టవశాత్తూ, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు



నవతెలంగాణ - ధరూర్ / గట్టు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలోని మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష వృక్షశాస్త్రం ,గణితం, పౌరశాస్త్రం పేపర్‌లు కొనసాగాయి. ఈ సందర్భంగా పరీక్షకు 367విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 06గురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పరీక్ష కేంద్ర చీఫ్ సూపర్డెంటెంట్ సత్యనారాయణ , డిపార్మెంటల్ అధికారి శేఖర్ తెలిపారు. అలాగే



గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఐదవ రోజు ఫస్ట్ ఇయర్ సబ్జెక్ట్స్ మాథ్స్ ,బోటనీ , పొలిటికల్ సైన్స్ విద్యార్థులు జనరల్ 288 మంది విద్యార్థులకు 281 మంది విద్యార్థులు హాజరయ్యారు.అలాగే ఒకేషనల్ విద్యార్థులు 61 మంది విద్యార్థులకు 55 మంది విద్యార్థులు హాజరైనట్టు చీఫ్ సూపరింటెండెంట్ కె హెచ్ డీ రాజు డిపార్మెంట్ ఆఫీసర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని సిట్టింగ్ కార్డ్స్ తనిఖీ చేశారు.

మేస్త్రీలు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇందిరమ్మ ఇళ్లను అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మించేందుకు మేస్త్రీలు శిక్షణను సమర్థవంతంగా ఉపయోగించుకుని తమ నైపుణ్యాలను మెరుగు పర్చుకో వాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ సూచించారు. మంగళ వారం పాత కలెక్టర్ కార్యాలయం వెనక నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ తో కలిసి నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మేస్త్రీలకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను అత్యుత్తమ నాణ్యతతో నిర్మించేందుకు,ప్రభుత్వం అందజేసే రూ.5 లక్షల నిధులతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు మేస్త్రీలకు శిక్షణ అందిస్తున్నామని అన్నారు. ఇల్లు కట్టడంలో మేస్త్రీల ప్రాముఖ్యత చాలా ముఖ్యమని సూచించారు. తక్కు వ ఖర్చుతో, ఉత్తమ నాణ్యతతో ఇళ్లు నిర్మించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ ప్రతి మేస్త్రీ శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ఈ ఆరురోజుల శిక్షణలో పాల్గొనే ప్రతి మేస్త్రీకి రోజుకు రూ. 300 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందని తెలి పారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. శిక్షణ ద్వారా కొత్త నిర్మాణ పద్ధతులు, మెరుగైన సామగ్రి వినియోగం, భద్రతా ప్రమాణాలు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. నేర్చుకున్న అంశాలను మీరు మాత్రమే కాకుండా ఇతర మేస్త్రీలకు కూడా తెలియజేయాలనీ అన్నారు. అధిక నాణ్యతతో ఇళ్లను నిర్మించేందుకు సహకరించాలని సూచించారు. అనంతరం మేస్త్రీలకు నిర్మాణానికి

అవసరమైన టీ-షర్ట్స్, కిట్‌లను పంపిణీ చేసి, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని మేస్త్రీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కర్, డీ.ఈ నరేందర్, ఏ.ఈ ప్రకాష్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అధికారి శివ శంకర్, మేస్త్రీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొంకల భీమన్న మాదిగ
- ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు ప్రారంభం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు కొంకల భీమన్న మాదిగ డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల ఎమ్మా ర్పీ ఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం జోగు లాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎమ్మార్పీఎస్ దీక్షా శిబిరంలో కూర్చున్న వారికి బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మాదిగ లాయర్ల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్. విజయ్ కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై సుప్రీంకోర్టు స్పష్టమైన మద్దతు తెలిపిన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ ముందుగా మేమే అమలుపరస్తామని హామీ ఇచ్చి ఏబీసీడీ వర్గీకరణ అమలు పరచకుండా మాది గలను మోసం చేయడం సరైంది కాదన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ అమలైన తర్వాతనే గ్రూప్1,గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలు వెల్లడిస్తామని హామీకి కట్టుబడి ఉండకుండా కొంతమంది మాలసోదరుల కుయుక్తులకు లోబడి గ్రూప్ 1,గ్రూప్ 2,గ్రూప్ 3 ఫలితాలు వెల్లడిస్తామని అనడం సరైంది కాదని అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధించుటకుఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాల నుంచి నడుస్తున్న సమయంలో ఎస్సీ మాదిగ ఉపకులాలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ పరంగా ఎస్సీ ఏబీసీడీ గ్రూపులుగా విభజించాలని ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ముఖ్యమంత్రి ఏబీసీడీ గ్రూపులు కాకుండా,కేవలం ఏబీసీ గ్రూప్‌లుగా విభజించడం సరైనది కాదని అన్నారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వకుండగా ఏకపక్ష నిర్ణయంతో ఉద్యోగ ఫలితాలు వెల్లడిస్తామని చెప్పడం మాదిగ ఉపకులాలను మోసం చేయడ మేనని అన్నారు. ఎస్సీ మాదిగ ఉపకులాల పట్ల ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, లేదంటే భవిష్యత్‌లో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరగబోయే ఏ పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ పార్టీ జిల్లా ఇన్‌చార్జీ వీ.రాజు మాదిగ, కన్నా మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ, చింతరేవుల ఆంజినేయులు, ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగేర ఏసన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆంజనేయులు, అయిజ, ఎలీషా మాదిగ, మల్దకల్ మాజీ మండల అధ్యక్షులు తిమ్మన్నా మాదిగ, హనుమంతు మాదిగ, చిన్నపాడు అంజనేయులు మాదిగ , జర్నలిస్ట్ బిజ్వారం ఎస్.తిరుమలేష్, భాస్కర్, తిమ్మన్నా తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక స్థలాన్ని కాపాడండి

- విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని గద్వాల పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం (వడ్ల, కమ్మరి) కులాలకు చెందిన నాయకులు కోరారు. మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సబ్‌రిజిస్టార్‌కు వినతిపత్రం అందజేశారు. గద్వాల పట్టణం శివారులోని బీసీ కాలనీ పక్కన ప్రగతి స్కూల్ వెనుక భాగంలో ఉన్న సర్వేనెంబర్ 934లో విస్తీర్ణం ఎ.0-29 గుంటలు భూమి విశ్వబ్రా హ్మణుల కులస్తులకు గద్వాల సంస్థానాదీశుల కాలం నుంచి స్మశాన వాటికగా ఉన్నది. విశ్వబ్రాహ్మణుల కులస్తులు ఎవరైనా చనిపోతే అక్కడే పూడ్చేవారని తెలిపారు. ప్రస్తుతం (1)టి. రవిందర్ (2)టి. ప్రసాద్ అనే ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మేము శవాలను పూడ్చి పెడుతున్న 10భూమిని ఏడు (7) ప్లాట్లుగా మార్చి విక్రయించుటకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో తాము శవలను పూడ్చు కోనే స్థలాన్ని మాకు ఇవ్వాలని తహసీల్దార్‌కు విశ్వబ్రాహ్మణులం దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వేయర్ గార్లతో సర్వే చేయించి - శవాలను పూడుచుకొనే స్థలమని తమకు తహసీల్దార్, గద్వాల (ఎంఈఎంఏ)నెంబర్ బీ/2877/2024 డేటెడ్ 03-01- 2025 ఇచ్చినట్టు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న (1)టీ రవీందర్ (2) టీ ప్రసాద్ ఈ ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్ట్ గద్వాల్ వారి నుంచి ఇంటిరియమ్ ఇంజక్షన్ ఆర్డర్ డేట్ 13-02-2025న పొంది నట్లు తెలిపారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ను చూపించి(1)టి రవీందర్ (2)టీ ప్రసాద్ ప్లాట్లుగా విక్రయిస్తూ - నిరుపేద బీసీ.సామాజిక వర్గానికి చెం దిన " విశ్వబ్రాహ్మణ సంఘం(వడ్ల, కమ్మరి) కులస్తుల స్మశానం లేకుండా దర్జాగా విక్రయిస్తూ అన్యాయం చేస్తున్నారని, తమ కులం వారు ఎవరైనా చనిపోతే పార్థీవ దేహాలను ఎక్కడ దహన సంస్కరాలు చేయాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 934లో అందాజ విస్తీ ర్ణం ఎ.0 -29 గుంటలు భూమికి 10భూమిలో ఎల్ఆర్ఎస్ చేయకుండా నిలుపుదల చేయాలనివినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సం ఘం నాయకులు కమ్మరి రాము , గాంధీ , వెంకటేష్ , నర్సింహులు, ఉండవెల్లి రాజు , ఈశ్వర్ , ఆరేపల్లి రాజు , జనార్ధన్, రజక నర్సింహులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - గట్టు / ఇటిక్యాల

మండల పరిధిలోని తారపురం గ్రామంలో ప్రధానోపాధ్యాయురాలు సౌందర్య ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదులలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జోగుళాంబ గద్వాల్ జిల్లా ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ డీ ఈ ఓ గా సంతోష్, ఎంఈఓ గా అరవింద్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శివ, ఉపాధ్యాయులుగా రోజా, భార్గవి, సుమలత, జరీనా, మెర్సీలు వ్యవహరించారు. కార్యక్రమంలో ఇటిక్యాల ఎంఆర్సీ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ. గోవిందు, ఉపాధ్యా యులు రేష్మ బేగం, అనూహ్య టీచర్, అంగన్వాడి టీచర్ నాగేంద్రమ్మలు పాల్గొన్నారు.



ఉప్పేరు నరసింహ ప్రతిభ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు యంగ్ లీడర్స్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన "పత్రిక ప్రకటన" వి భాగ పోటీలో జోగులాంబ గద్వాల సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ ప్రతిభ కనబర్చారు. దీంతో అఖిల భారత ఉపాధ్యక్షుడు సాయిబాబా చేతుల మీదుగా ప్రథమ బహుమతిని అందుకున్నారు.

రెసిడెన్సియల్ పాఠశాలను పరిశీలించిన డీసీసీబీ సెక్రెటరీ ప్రతాపరెడ్డి



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని

గుడేందొడ్డిలోని తెలంగాణ స్టేట్ బీసీ రెసిడెన్సియల్ పాఠశాలను డీసీసీబీ సెక్రెటరీ ప్రతాపరెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భనలో భాగంగా 10వ తరగతి గణితం ప్రీ ఫైనల్ పరీక్షలను జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. మెయిన్ ఆన్సర్ షీట్ పైనా, ఓఎంఆర్ పైనా నంబర్ వేయక పోవడం గమనించి, నిబంధన ప్రకారం ప్రీ ఫైనల్ నిర్వహించాలని సూచించారు. అలాగే ఓఎంఆర్ ఉపయోగించే విధానాన్ని విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , సీఆర్పీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తీర్ణతశాతాన్ని పెంచాలి : ఎంఈఓ

నవతెలంగాణ - ధరూర్

'పది'లో ఉత్తీర్ణతశాతాన్ని పెంచాలని ఎంఈఓ రవీంద్రబాబు సూచించారు. మంగళవారం ధరూర్ మండలంలోని రేవులపల్లి జెడ్పీహెచ్ఎస్‌ను ఎంఈఓ సందర్శించి పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పరీక్షలకు కేవలం పది రోజులు మాత్రమే సమయం ఉన్నందున విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని సూచిం చారు. సమయాన్ని వృథా చేయకుండా అన్ని విషయాలు బాగా చదవాలని అన్ని పరీక్షలకు అటెండ్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ .. ఖజానాకు గండీ..

- చూసి చూడనట్లుగా అధికారులు

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని అల్వాల్ పాడు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ శివారులో గత ఆరు నెలలు మొక్కలు వాగులో పాడేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు చూసిచూడనట్లు వ్యవహ రిస్తున్నారని స్థాని కులు ఆరోపిస్తున్నారు. ప్రజాధనాన్ని ఇష్టాను సారంగా లూటీ చేస్తున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ ఆడిట్ చేసి డ్యూటీ చేసిన ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేయాలని గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, గోవిందు, ఎరిగేరి గోవిందు, మాజీ సర్పంచ్ ప్రతాప్, గుండె గోపాల్ ,యామ రెడ్డి, ఎరిగిన చిన్న నరసింహులు. రాఘవేంద్ర, జి జనార్ధన్, టీ. భాస్కర్ , అయ్యప్పల రమేష్ , వెంకటేష్ ,ఎదురింటి బిసిరెడ్డి ,బుడ్డ నాగిరెడ్డి, టీ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: HYDERABAD
R.P.I.A.NO. 2467 OF 2024
IN
R.P NO:69 OF 2024

Between:
1)The Branch Manager LIC of India Gadwal Branch Sai Complex H.No 1-4-36/2/8 MAIN ROAD GADWAL TOWN & DIST
2) JEEVAN PRAKASH DIVISIONAL OFFICE SECRETARIAT ROAD SAIFABAD HYDERABAD 500063 REPRESENTED BY AUTORIZED SIGNATORY REVISION PETITIONERS And 1) K.BALA SHOURY MINOR REPRESENTED BY His Father K Srinivasulu S/O Balaish Govt Employee R/O H.NO 3-67 Alampur Village & Mandal Jogulamba Gadwal District
RESPONDENT/COMPLIANANTS

Please take notice that the REVISION PETITIONERS have filed the above Petition against you. Whereas in the said Revision petition RP 69/2024 is Filed with Condone Delay Petition RPIA No 2467 of 2024 Notice were sent to you through process of Court and through Personally by R.P.A.D, but could not be served upon you as the same were returned unserved. Therefore, as per Orders of the Honourable Court, this notice is published, the said Suit stands posted on **22-04-2025** for your appearance in the said court at 10.30 A.m. and in case you do not appear either in person or through an Advocate, the said suit will be heard and decided in your absence setting you exparte.

(By Order Of The Court)
GANGADHAR RAO DESHPANDE
K. RAMANJANEYULU
ADVOCATES
Flat No.107, Raghava towers, Opp. Archana Hospital, Madinaguda, Hyderabad-500 049. Ph:9900083200

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి మహబూబ్‌నగర్

బుధవారం | మార్చి, 12.2025 | www.navatelangana.com

చేపలు చనిపోతున్నాయి మా కుటుంబాలను ఆదుకోండి

-వనపర్తి పట్టణ మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు బి కృష్ణయ్య ఉపాధ్యక్షులు వి లక్ష్మయ్య

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ జమ్మి చెట్టు ప్రాంతంలో గల 259 ఎకరాలలో గల నల్లచెరువు లో ఆదివారం రాత్రి నుంచి చేపలు చనిపోతున్నాయని తెలిపారు. 10 నుంచి 15 నిమిషాలకు ఒక్కొక్క చేప న నీటిపై తేలియాడుతున్నాయని దీనికి గల కారణం ఏందో అర్థం కావడం లేదన్నారు. 100 ఎకరాలలో విస్తరించి ఉన్న నీటిలో గత ప్రభుత్వం 1 లక్ష చాప పిల్లలను ఇచ్చారని తెలిపారు. మరో లక్ష మత్స్య పారిశ్రామిక సొసైటీ ఆధ్వర్యంలో మొత్తం 2 లక్షల చేప పిల్లలను వదలటం జరిగిందని ఇప్పుడు ఈ చేపల పై ఆధారపడి 450 మత్స్యకార కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని వనపర్తి పట్టణ మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు బి కృష్ణయ్య ఉపాధ్యక్షులు వి లక్ష్మయ్య తెలిపారు. ఈ విషయంపై జిల్లా మత్స్యాధికారి లక్ష్మప్పకు తెలుపగా డిపార్ట్మెంట్ నుంచి భరత్ వీరేష్ లు చూసి ఎండాకాలం ఉన్నందువలన ఎండ వేడిమికి చెరువులు ఆక్సిజన్ శాతం తక్కువయిందని, అదేవిధంగా నీటిలోపల నాచు పెరిగిపోయిందని, కలుషితమైన నీరు ఉన్నందువలన ఈ విధంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రంగస్వామి, నాగేంద్రం, దూల్ల రాములు, సూగురు రాములు, అద్దాల బాలయ్య కనిమెట బాలస్వామి, రంగం శ్రీను, కృష్ణయ్య, శివుడు, మేఘనాథ్, విష్ణు ఉన్నారు.

పందుల దోపిడి కేసును చేదించిన పోలీసులు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- దోపిడీ నేరస్తులు నలుగురికి రిమాండ్.
- ఒక బొలెరో వాహనం నగదు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం.

నవతెలంగాణ- ఆత్మకూరు.,

ఆత్మకూరు పట్టణంలో పరమేశ్వర స్వామి చెరువు కట్ట దగ్గర ఫిబ్రవరి 16న చెరువు కట్ట క్రింద గల బ్రిడ్జి కింద గల పంతులను దొంగలించడానికి ముందుగా మొదటగా ఫిబ్రవరి 16న బింగి దొడ్డి అంజి, మహేష్,నందవరం బాలరాజు, ముగ్గురు వచ్చిరికి నిర్వహించడం జరిగింది. ఫిబ్రవరి 17న పక్క ప్రణాళిక ప్రకారం బొలెరో వాహనం సిద్ధం చేసుకుని ఎరుకల సిద్ధప్ప, ఎరుకలి నాగరాజు, ఎరుకల భీమన్న, జి నాగరాజు, ఎరుకల భీమన్న, సుంకన్న, అది అందరూ కలిసి పట్టణంలోని పందులు ఉన్న షెడ్డు దగ్గరకు వచ్చి 30 పందులను బొలెరో వాహనంలో ఎక్కిస్తుండగా, అక్కడే ఉన్న చెన్నయ్య ఎవరు మీరు ఏం చేస్తున్నారని ,అరుస్తూ ఉండగా వారు వెంట తెచ్చుకున్న గాజు సీసాలతో రాళ్లతో విసరడం జరిగింది. దీనితో గాయాలు అయినాయి. సెల్ ఫోన్ కూడా తీసుకోవడం జరిగింది. ఈ నేరస్తులు ఇప్పటివరకు అనేక ప్రాంతాల్లో దొంగతనం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎస్పీ డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మార్చి 11న అమరచింత మండలం మస్తీపురం సమీపాన వాహనాల తనిఖీలో నిందితులు పట్టుబడినట్లు ఎస్పీ తెలిపారు. పట్టుబడిన వారిలో సిద్దు, ఎరుకలి అంజి, ఎరుకలి నాగరాజు, ఎరుకల అంజి అలియాస్ ఆంజనేయులు, ఎరుకల భీమన్న, కే సుంకన్న (పరారీలో ఉన్నాడు), ఎం మహేష్ (పరారీ లో ఉన్నాడు) నందవరం బాలరాజు, గోనెగండ్ల సతీష్ ఉన్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో వనపర్తి డిఆర్పిఎస్పి , అదనపు ఎస్పి ఉమామహేశ్వరరావు, ఆత్మకూరు సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్, అమరచింత ఎస్సై సురేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులు కల్పించాలి

-ఎంపీడీవో జయరాం నాయక్.

నవతెలంగాణ- నవాబుపేట

ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలి అని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని కారుకొండ మల్కాపూర్ గ్రామాలలో చేస్తున్న ఉపాధి పనుల్లో భాగంగా ఉపాధి కూలీల పనితీరును ఏపీవో జ్యోతి సమక్షంలో పరిశీలించారు ఉపాధి కూలీలు సరైన కొలతలతో పనిచేస్తేనే రోజువారీ డబ్బులు తమ కూలీ డబ్బులు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా తమ ఖాతాలో డబ్బులు జమ అవతాయని అన్నారు. ప్రతిరోజు ఉపాధి కూలీలకు టెంట్లు మంచినీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ వన నర్సరీలలో వంద శాతం బెడ్లు ఏర్పాటు చేసిన గ్రామాలలో విత్తనాలు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.

ఘనంగా దుశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

నవతెలంగాణ నవాబ్ పేట..

డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ్చంద్రయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి దుష్యంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఏ కార్యకర్తకు ఆపద వచ్చినా క్షణంలో ఆదుకుంటూ పార్టీకి వెన్నెముకగా ఉంటూ కీలక నాయకునిగా తన సేవలను అందిస్తున్నారని అన్నారు. మండలంలో పేద ప్రజలకు ఆపద వచ్చినా అన్యాయం జరిగిన క్షణంలో అక్కడికి వచ్చి సమస్య పరిష్కరించే వరకు తన సేవలను అందిస్తారని అలాంటి నాయకుని నాయకత్వంలో పనిచేయడం గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హర్రలింగం ముదిరాజ్ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ మైసమ్మ దేవాలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాజీ జిల్లా యువత అధ్యక్షుడు వాసు యాదవ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నవాజ్ రెడ్డి కోట్ల రాజేష్ వెంకటేష్ గౌడ్, భూపాల్ రెడ్డి శ్రీహరి హమీద్ మహేక్ రమేష్ గౌడ్ గోపాల్ యాదవ్ ప్రేమ్ చందు సురేష్ సత్యం గౌడ్ బంక వెంకటయ్య నర్సింలు కొల్లి నర్సింలు శిల్ప సత్యం యువత అధ్యక్షులు నీలకంఠం రాజశేఖర్ శివకుమార్ తిరుపతయ్య జమీర్ వెంకటేష్ అంబదాస్ నాయక్ కాటమయ్య గౌడ్ దేవుని ఆనంద్ తులసి రామ్ నాయక్ రాము ప్రేమ్ కుమార్ నాయక్ ప్రకాష్ నాయక్ గోపాల్ శివ కుమార్ నర్సింలు రాజు పాల్గొన్నారు.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

- విద్య వైద్యం ఉపాధి లక్ష్యంగా ముందుకు
- ఈనెల 28న అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాబ్ మేళా
- సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రయోజకులు కావాలి
- సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి
- ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు



నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మేగా జాబ్ మేళను నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకొని ప్రయోజకులు కావాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఓఓ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం కల్వకుర్తి పట్టణములోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో జాబ్ మేళాకు సంబంధించిన గోడ ప్రతిని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, అభిమానుల మధ్య ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న జరిగే జాబు మేళాకు కల్వకుర్తి పట్టణానికి ఎమ్మెస్ ఎన్ అరబిందో టాటా పాక్స్ కాన్ హెచ్ డి బి మేడ్ ప్లస్ అపోలో ఎయిర్టెల్ రిలయన్స్ హెచ్‌డిఎఫ్‌సి తదితర 50 కంపెనీలు కల్వకుర్తి పట్టణానికి రానున్నాయని 5000 ఉద్యోగాలను వారు భర్తీ చేసుకుంటారని నిరుద్యోగులు యువత ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రెండున్నర ఏండ్ల నుండి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. విద్య వైద్యం ఉపాధి అంశాలను ప్రధానంగా తీసుకొని పనిచేస్తున్నామని అన్నారు.2023 మే 26 న మొదటి మేఘ జాబ్ మేళ నిర్వహించామన్నారు. కల్వకుర్తి సమీప గ్రామాల నుంచి సుమారు 3800 మంది వచ్చి 1200 మంది వివిధ ఉద్యోగాలలో అర్హత సంపాదించారని 400 మంది ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన అన్నారు. నాన్ ఐటి టెక్నికల్ ఉద్యోగాలు ఉద్యోగాల సైతం యువత కు వచ్చాయి అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు వాటర్ ప్లాంట్‌లు ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి వాలింటర్లను సైతం నియమించడం జరిగిందన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాల వారు అస్వస్థతకు గురై హైదరాబాద్ వెళ్లాల్సి వస్తే వారికి ఉచిత రవాణా సదుపాయం కోసం అంబులెన్సును ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఈ అంబులెన్సును సుమారు పదివేల మంది ఉపయోగించుకొని తమ ఆరోగ్యాలను బాగుపరుచుకున్నారని ఆయన అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల ప్రాంతంలో నిర్వహించిన శంకర నేత్రాలయ ద్వారా ఉచిత కంటి శిబిరం నిర్వహించి 3వేల మందికి పరీక్షలు చేశామన్నారు.అందులో 102 మందికి సర్జరీలు చేసి 1700 మందికి అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకో శస్త్ర చికిత్సకు బయట ప్రైవేట్ లో చేయించుకుంటే 25 వేల ఖర్చు అవుతుందని ఆయన అన్నారు. రెండో విడత కంటి చికిత్స కేంద్రాన్ని ఆమనగల్ లో నిర్వహిస్తే 5000 మంది వచ్చారని అనేకమందికి సర్జరీలు నిర్వహించి కంటిచూపు కల్పించామన్నారు. ఉచిత కంటి చికిత్స శిబిరానికి కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సమీప జిల్లాల నుండి సైతం. చికిత్స కోసం వచ్చారని ఆయన అన్నారు. ఇక జాబ్‌మేళాలో ఏర్పాటు చేస్తే కల్వకుర్తి నుంచి ఆమనగల్ నుంచి ఉద్యోగ అర్హత పొంది 400 మంది ఉద్యోగంలో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. మార్చి 25న జరిగే మెగా జాబ్ మేళాకు యువత వచ్చి ఉద్యోగాలు పొందాలని సూచించారు. 14 రంగాలలో 50 కంపెనీలకు పైగా ఇక్కడికి రానున్నాయని ఈ సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకోవాలన్నారు. చదువు లేని వారి కోసం ఏమైనా ఉద్యోగాలు ఉన్నాయా అని అడిగిన విలేకరుల ప్రశ్నకు స్పందిస్తూ శరీర దారుఢ్యం పని చేసే సత్తా ఉంటే వాచ్మెన్ అటెండర్, క్లీనర్, డ్రైవర్, వంటి పోస్టులు ఉంటాయన్నారు. ఈ సదవకాశాన్ని యువతి యువకులు స్వదినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

డీజేఎఫ్ మహిళా అధ్యక్షురాలు ఎన్నిక

గద్వాల డెస్క్ : దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర గౌరవ మహిళా అధ్యక్షురాలుగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్ పర్సన్ రమేశ్వరమ్మ కుర్మన్న ను నియమించినట్లు దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు కాశపోగు జాన్ తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని గంజిపేట కాలనిలో ఆమె నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, చిత్రపటాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేశ్వరమ్మ కుర్మన్న మాట్లాడుతూ దళిత జర్నలిస్ట్ ఫోరమ్ లో తనకు బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. సంఘానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర సలహాదారులు నిలిపల్లి రంజిత్ కుమార్, నాయకులు కుర్మన్న, దళిత జర్నలిస్ట్ ఫోరమ్ సభ్యులు రజనీకాంత్, మన్నాపురం రాముడు, తిరుమలేష్, విజయ్ భాస్కర్, తుమ్మలచెర్వు భాస్కర్, పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు దీక్షలు విరమించేది లేదు..

- దీక్షలకు మద్దతు తెలిపిన ఓబీసీ జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని.. అందుకు చట్టం తెస్తామని హామీ ఇచ్చి.. అమలు చేయడంలో నిరాశ మిగిల్చిందని.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేస్తున్న డిమాండ్లను పూర్తిస్థాయిలో అమలు చేసి.. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించేవరకు దీక్ష విరమించేది లేదని ఎమ్మార్పీ ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మాదిగ జాతికి ఉద్యోగ నియామకాలో వర్గీకరణ సూత్రం పాటిస్తామని ఇప్పుడు ఉద్యోగాలు భర్తీ చేయడం మాదిగ నిరోద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రాష్ట్ర మంత్రి వర్గంలో రెండు మంత్రి పదవులు కేటాయించాలని, ఎస్సీ కులాలను ఏబిసి కాకుండా ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరణ చేయాలనీ డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఊరుకొండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష చేశారు. శిబిరాన్ని మాజీ సర్పంచ్ కొమ్ము రాజు మాదిగ, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి బొల్లె జగన్ లు ప్రారంభించారు. దీక్ష శిబిరానికి ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ పూర్తి మద్దతు తెలిపారు.కార్యక్రమంలో కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు మాదిగ, కళా కారుల సంఘం అధ్యక్షులు ఎర్రశయని పరమేష్ మాదిగ, జిల్లా, మండల నాయకులు దుబ్బ రాములు, మాదిగ, జై భీమ్ యూత్ అధ్యక్షులు పోలే భాస్కర్, దయాకర్, మహేష్, విజయ్, రాములు మాదిగ ప్రశాంత్, అంజి, నాగరాజు, తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సస్పెన్షన్..

వెల్దండ : వెల్దండ మండల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో టీఏగా పనిచేయుచున్న లక్ష్మీదేవి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చిన్న ఓబులేష్ ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్దండ ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. అలాగే బి ఎఫ్ టి విజయ్ కుమార్ సైతం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునట్లు , పై అధికారుల సూచనలు పాటించడం లేదని చార్జింగ్ ఏమో ఇచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.

సీసీ రోడ్లు ప్రారంభం

నవతెలంగాణ- నవాబ్ పేట

పరిధిలోని సిద్దోటం గ్రామంలో 15 లక్షల రూపాయల అంచనాలతో సీసీ రోడ్డును ప్రారం భించారు.పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుశాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎన్ వెంకటేష్ టి మునేష్. ఎన్ కృష్ణయ్య.ఎం శ్రీనివాసులు. ఎన్ అంజ నేయులు,ఎన్ శంకర్, ఏం రాములు. ఈ బార్లాజ్. ఎన్ పురుషోత్తం నారాయణ గౌడ్ సత్య గౌడ్ సురేష్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.